

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 సంచిక : 286 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శుక్రవారం 10 జనవరి 2025 | వెల : 4/-



# కేసీఆర్ మౌనం ఎన్నాళ్లు?

- భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు జనంలోకి ఎప్పుడు వస్తారు?
- సంవత్సరం గడిచిపోయినా ఇప్పటివరకు ఆయన శాసనసభలోకి అడుగుపెట్టలేదు.
- చిన్న ప్రమాదం కారణంగా కొద్ది మాసాలపాటు విశ్రాంతిలో ఉన్నప్పటికీ ఆయన ఫామ్ హౌస్ నుంచే రాజకీయాలు చేస్తూ ఉన్నారు.

హైదరాబాద్

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు జనంలోకి ఎప్పుడు వస్తారు? 2023వ సంవత్సరం నవంబర్‌లో జరిగిన ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి ఓడిపోయిన తర్వాత నుంచి ఆయన తన గజ్వేల్ నియోజకవర్గంలోని ఎర్రవెల్లి ఫామ్ హౌస్‌లోనే ఉంటున్నారు. సంవత్సరం గడిచిపోయినా ఇప్పటివరకు ఆయన శాసనసభలోకి అడుగుపెట్టలేదు. శాసనసభ్యుడిగా శాసనసభ స్పీకర్ ఛాంబర్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. చిన్న ప్రమాదం కారణంగా కొద్ది మాసాలపాటు విశ్రాంతిలో ఉన్నప్పటికీ ఆయన ఫామ్ హౌస్ నుంచే రాజకీయాలు చేస్తూ ఉన్నారు. కొద్ది రోజులు ఓటమి భారం, ఆ తర్వాత ప్రమాదంలో గాయపడి విశ్రాంతి, ఆ వెనువెంటనే కూతురు కవిత ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కొన్ని మాసాలపాటు జైలుకు వెళ్లడం.. వీటితోటే మాజీ ముఖ్య మంత్రి చంద్రశేఖరరావుకి సంవత్సర కాలం గడిచిపోయింది. ఆయన ఆరోగ్యం బాగుపడింది. కవిత జైలు నుంచి వచ్చారు. అయినా ఆయన ఇంకా బయటికి రావడంలేదు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో పెద్దలు ఎన్నిసార్లు ఎన్ని విధాలుగా కవ్వించినా ఆయననుండి ఎటువంటి స్పందనా లేదు. 'కెసిఆర్ సభకు వస్తే ఏ విషయం మీదనైనా - మిగతా3లో



## ఇండ్లను నిర్మించే బాధ్యత ప్రభుత్వానిదే

- 95 శాతం ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన పూర్తి
- ఫిర్యాదుల కోసం ప్రత్యేక వెబ్‌సైట్
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్

ఇందిరమ్మ లబ్ధిదారులకు మరింత పారదర్శకమైన సేవలను అందించాలనే లక్ష్యంతో ఫిర్యాదుల కోసం ఇందిరమ్మ ఇండ్లు గ్రీవెన్స్ మాడ్యూల్‌ను తీసుకురావడం జరిగిందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో - మిగతా3లో

### గలీజు పనులు రేవంత్ చేస్తడు..

## మాకు ఆ ఖర్మ పట్టలేదు

- నిన్ను ఎవరూ ముఖ్యమంత్రి కింద చూస్తలేరు..
- కనపు సింహాసనంపై శునకాన్ని కూర్చుండబెడితే.. ఆ బుద్ధిరాదు..
- సీఎం రేవంత్‌పై కేటీఆర్ సెటైర్లు..!
- గలీజు పనులు రేవంత్ చేస్తడు.. మాకు ఆ ఖర్మ పట్టలేదు
- వంద కేసులు పెట్టినా ఎదుర్కొంటాం..
- 'ఫార్ములా-ఈ రేస్ ఈవెంట్‌ని హైదరాబాద్‌లోనే ఉంచాలి
- కష్టపడి తొలిసారి భారత్‌కు మొదటిసారి తీసుకువచ్చాం.



హైదరాబాద్

రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకు వచ్చేందుకే ఫార్ములా-ఈ రేస్‌ను హైదరాబాద్‌కు తీసుకువచ్చామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. అవినీతి లాంటి గలీజు పనులు రేవంత్‌రెడ్డి చేస్తడు తప్పా తాము చేయమని, మాకు ఆ ఖర్మ పట్టలేదని కుండబద్దలు కొట్టినట్లుగా ఏసీబీ - మిగతా3లో



### రూ.1,033 కోట్లతో

## శబరిమల అభివృద్ధి

- మాస్టర్ ప్లాన్‌కు కేరళ మంత్రివర్గం ఆమోదం
- సన్నిధానం, పంపా, ట్రెక్ రూట్ వంటి కీలక ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి బ్లూప్రింట్
- మొత్తం రూ.778.17 కోట్ల వ్యయంతో సన్నిధానం ప్రాంతాన్ని మూడు దశల్లో అభివృద్ధి
- 2034-39 మధ్య చేపట్టనున్న మూడో దశ పనులకు రూ.77.68 కోట్లు
- అటవీ మార్గంలో ప్రయాణించే యాత్రికుల సురక్షితం, సౌకర్యం కోసం వాహన రూట్ లేఅవుట్ ప్లాన్

# భూభారతికి గవర్నర్ ఆమోదం

- వీలైనంత త్వరగా చట్టాన్ని అమలులోకి తెస్తాం
- ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందిస్తాం
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




హైదరాబాద్

చారిత్రాత్మకమైన భూ భారతి చట్టాన్ని గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మ గారు ఆమోదించిన నేపథ్యంలో వీలైనంత త్వరలో ఈ చట్టాన్ని అమలులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రజానీకానికి మెరుగైన, సమగ్రమైన రెవెన్యూ సేవలను సత్వరమే అందించాలన్న ఆశయంతో భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగింది. రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా భూభారతి చట్టాన్ని - మిగతా3లో

## ప్రవాసీ భారతీయ టూరిస్ట్ ఎక్స్‌ప్రెస్

1 ఎన్నారైల కోసం ప్రత్యేక టూరిస్ట్ రైలును ప్రారంభించిన ప్రధాని మోదీ

1 అత్యంత నైపుణ్యం కలిగిన దేశం

1 విదేశాల్లో ఉన్న భారతీయుల కోసం ఈ టూరిస్టు రైలు కాన్సెప్ట్‌ను డెవలప్ చేశారు

1 45 ఏండ్ల నుంచి 65 ఏండ్ల మధ్య ఉన్నవారు ఈ రైలులో ప్రయాణం చేయవచ్చు.

1 తక్కువ ఆదాయం ఉన్న వారికి ఈ రైలులో ప్రయాణించే అవకాశం

## హస్తిన పీఠం కోసం .. బీజేపీ స్కెచ్

- ఈ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) పాలనకు చరమ గీతం పాడాలని బీజేపీ కృత నిశ్చయంతో ఉంది
- ఆ క్రమంలో బీజేపీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది
- ఢిల్లీలో బీజేపీ అధికారానికి దూరమై రెండు దశాబ్దాలు దాటింది
- నాటి నుంచి ఢిల్లీలో అధికారం అందుకోవాలని ఆ పార్టీ విశ్వ ప్రయత్నాలు



# హస్తిన పీఠం కోసం .. బీజేపీ స్కెచ్

ం౦ం౦ంన్యూఢిల్లీ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. ఈ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) పాలనకు చరమ గీతం పాడాలని బీజేపీ కృత నిశ్చయంతో ఉంది. ఆ క్రమంలో బీజేపీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. అందులోభాగంగా పార్టీ సందేశాన్ని క్షేత్ర స్థాయిలోకి తీసుకు వెళ్లాలని నిర్ణయించింది. దీంతో ఈ రోజు.. అంటే గురువారం సాయంత్రం 4.00 గంటలకు ఢిల్లీ ఎన్నికల కోసం.. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన నాయకులతో బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా సమావేశమయ్యారు. పార్టీ గెలుపు వ్యూహాలపై వారితో పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఈ సందర్భంగా చర్చిస్తున్నారు. ఈ సమావేశంలో పార్టీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్, సునీల్ బన్సాల్ సహా ఇతర ముఖ్య నేతలు హాజరయ్యారు.



ఢిల్లీలో బీజేపీ అధికారానికి దూరమై రెండు దశాబ్దాలు దాటింది. నాటి నుంచి ఢిల్లీలో అధికారం అందుకోవాలని ఆ పార్టీ విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. ఢిల్లీలో బీజేపీ అధికార పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకొంది. అనంతరం కాంగ్రెస్ పార్టీ నుంచి ఆమ్ ఆద్మీ పార్టీ అధికారాన్ని చేజిక్కించుకొంది. ఇప్పటికే వరుసగా రెండు సార్లు అధికారాన్ని అందుకొన్న ఆప్.. మరో సారి అంటే ముచ్చటగా మూడో సారి అధికారాన్ని అందుకోవాలని ఓ ప్రణాళికతో ముందుకు వెళ్తోంది. అందుకోసం ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ తన పరివారంతో తనదైన శైలీలో ఆయన ముందుకు వెళ్తున్నారు. అదీకాక.. ఢిల్లీ మద్యం కేసులో మనీ లాండరింగ్ వ్యవహారంలో ఆప్ నేతలు మనీష్ సిసోడియా, అరవింద్ కేజ్రీవాల్ తదితరులను వరుసగా ఈడీ అరెస్ట్ చేసింది. దీంతో మనీష్ సిసోడియా అరెస్ట్ అయిన వెంటనే తన ఢిల్లీ డిప్యూటీ సీఎం పదవికి రాజీనామా చేశారు. కానీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ మాత్రం తన పదవికి రాజీనామా చేయలేదు. ముఖ్యమంత్రి పదవికి కేజ్రీవాల్ రాజీనామా చేయాలంటూ బీజేపీ గట్టిగా డిమాండ్ చేసింది. కానీ ఆయన తన సీఎం పదవికి మాత్రం రాజీనామా చేయలేదు. కేజ్రీవాల్‌కు కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. దీంతో ఆయన తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. ఢిల్లీ ముఖ్యమంత్రిగా కేజ్రీవాల్ కేబినెట్‌లోని మంత్రి అతిషిని ఏకగ్రీవంగా ఆప్ ఎమ్మెల్యేలు ఎన్నుకొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి.. ముఖ్యమంత్రిగా మరోసారి తాను బాధ్యతలు చేపట్టడం ద్వారా ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో తన నిర్ధోషత్వాన్ని నిరూపించుకొంటానని కేజ్రీవాల్.. తన రాజీనామా చేసే సమయంలో ప్రకటించిన సంగతి తెలిసిందే. అలా మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకొంటానని ఆయన స్పష్టం చేశారు. అలాంటి వేళ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మరోవైపు ఈ ఎన్నికల్లో ఎలాగైన గెలిచి.. అధికార పీఠాన్ని కైవసం చేసుకోవాలని బీజేపీ పకడ్బందీగా వ్యూహ రచన చేస్తోంది. గతేడాది మే, జూన్ మాసాల్లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఢిల్లీలోని మొత్తం 7 లోక్‌సభ స్థానాలను బీజేపీ కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. మరి ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకి ఢిల్లీ ఓటరు పట్టం కట్టనున్నాడు అనేది తెలియాలంటే మాత్రం ఫిబ్రవరి 8వ తేదీ వరకు ఆగాల్సి ఉందన్నది సుస్పష్టం. నూఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఒకే విడతలో ఫిబ్రవరి 5వ తేదీన జరగనున్నాయి. ఫిబ్రవరి 8వ తేదీన ఫలితాలు వెలువడనున్నాయి.

# ప్రవాసీ భారతీయ టూరిస్ట్ ఎక్స్‌ప్రెస్

భువనేశ్వర్ జనవరి 9 : విదేశీ భారతీయుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించింది. భువనేశ్వర్‌లో జరుగుతున్న 18వ ప్రవాసీ భారతీయ దివస్ సందర్భంగా ఈ రైలును వర్చువల్‌గా ప్రధాని మోదీ ప్రారంభించారు. ఎన్ఆర్ఐ టూరిస్టుల కోసం ఈ రైలును స్టార్ట్ చేశారు. ఢిల్లీలోని నిజాముద్దీన్ రైల్వే స్టేషన్ నుంచి ఈ రైలు బయలుదేరింది. మూడు వారాల జర్నీ ఉంటుంది. దేశంలోని పలు సంప్రదాయ, మతపరమైన ప్రదేశాలను ఆ రైలు చుట్టివస్తుంది.ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్‌ను.. ప్రత్యేక టూరిస్టు రైలును రూపొందించారు.



18వ ప్రవాసీ భారతీయ దివస్ సదస్సును ప్రధాని నరేంద్ర మోదీ గురువారం అధికారికంగా ప్రారంభించారు. ఆ తర్వాత ప్రధాని మోదీ సహా అతిథులు ఉండగా.. తొలి స్వాగత గీతం 'బసుధైవ కుటుంబం'ను ప్రదర్శించారు. అనంతరం విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్.జైశంకర్ స్వాగతోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా హాజరైన ఎన్నారైలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. విదేశాంగ మంత్రి ప్రసంగం అనంతరం ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ రావడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం జరిగిన సదస్సులో రిపబ్లిక్ ఆఫ్ ట్రినిడాడ్ అండ్ టొబాగో అధ్యక్షురాలు క్రిస్టీన్ కార్లా కంగాలూ ప్రవాస సమాజాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.

**ప్రవాసీ భారతీయ టూరిస్ట్ ఎక్స్‌ప్రెస్**

ఈరోజు ఉదయం 10.45 గంటల ప్రాంతంలో ప్రవాసీ భారతీయ దివస్ సదస్సును ప్రధాని మోదీ ప్రారంభించగా, తర్వాత ప్రవాసీ భారతీయ టూరిస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు ఆయన పచ్చజెండా ఊపి రిమోట్‌గా ప్రారంభించారు. తరువాత %చీ=×%లను ఉద్దేశించి, %ూవీ% మోదీ ఇలా అన్నారు. "మిత్రులారా, మేము మీ సౌలభ్యం, సౌకర్యానికి చాలా ప్రాముఖ్యతనిస్తాము. మీ భద్రత, శ్రేయస్సు మా మొదటి ప్రాధాన్యత. మన విదేశీ భారతీయులు ఎక్కడ ఉన్నా, సంక్షోభ సమయాల్లో వారికి సహాయం చేయడం మా బాధ్యతగా భావిస్తున్నాము. నేటి భారత విదేశాంగ విధానానికి మార్గదర్శక సూత్రాలలో ఇదీ కూడా ఒకటని పేర్కొన్నారు.

**అత్యంత నైపుణ్యం కలిగిన దేశం**

రాబోయే అనేక దశాబ్దాల వరకు, భారతదేశం ప్రపంచంలోనే అత్యంత యువ, అత్యంత నైపుణ్యం కలిగిన జనాభా కలిగిన దేశంగా ఉంటుంది. నైపుణ్యం కలిగిన ప్రతిభావంతుల కోసం ప్రపంచ డిమాండ్‌ను భారత్ తీరుస్తుంది. నైపుణ్యం కలిగిన ప్రతిభావంతుల కోసం ప్రపంచ డిమాండ్‌ను తీర్చగల సామర్థ్యం భారతదేశానికి ఉందనే విషయాన్ని కూడా ప్రధాని చెప్పారు. ఈ కార్యక్రమం సందర్భంగా ప్రధాని మోదీ నిన్ననే భువనేశ్వర్ చేరుకున్నారు. ఈసారి ప్రవాసీ భారతీయ దివస్ సదస్సును ఒడిశా రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో జనవరి 8 నుంచి 10 వరకు భువనేశ్వర్‌లో నిర్వహిస్తున్నారు.

**మీ వల్ల నేను..**

"మీ అందరినీ కలవడం నాకు చాలా ఆనందంగా ఉంది. మీ అందరి నుంచి నేను పొందిన ప్రేమ, ఆశీర్వాదాలను నేను ఎప్పటికీ మరచిపోలేను. ఈ రోజు నేను మీ అందరికీ కృతజ్ఞతలు చెప్పాలనుకుంటున్నాను. ఎందుకంటే మీ వల్ల నేను తల ఎత్తుకునే అవకాశం వచ్చింది. గత 10 సంవత్సరాలలో, నేను చాలా మంది ప్రపంచ నాయకులను కలుసుకున్నాను. వారందరూ తమ తమ దేశాల్లోని భారతీయ ప్రవాసులను అభినందిస్తున్నారు. దీని వెనుక పెద్ద కారణం మీ సామాజిక విలువలు." – ప్రధాని మోదీ

**ఈ ట్రైన్ సామర్థ్యం**

ప్రవాసుల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన ఈ రైలు 'ప్రవాసీ తీర్థ దర్శన్ స్కీమ్'లో భాగం. ఇది విదేశాంగ మంత్రిత్వ శాఖ, ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ సహకారంతో రూపొందించబడింది. ఈ రైలు భారతదేశంలోని ప్రధాన పర్యాటక, మతపరమైన ప్రదేశాలతో సహా పలు గమ్యస్థానాలను సందర్శిస్తుంది. జనవరి 9, 1915న మహాత్మా గాంధీ దక్షిణాఫ్రికా నుంచి భారతదేశానికి తిరిగి వచ్చిన జ్ఞాపకార్థం జనవరి 9న దీనిని ప్రారంభించారు. ఇది %చీ=×%ల కోసం ప్రత్యేక పర్యాటక రైలు. ఇది ఢిల్లీలోని నిజాముద్దీన్ నుంచి బయలుదేరి మూడు వారాల పాటు అనేక పర్యాటక, మతపరమైన ప్రాముఖ్యత కలిగిన ప్రదేశాలను సందర్శిస్తుంది. దీని సామర్థ్యం 156 మంది ప్రయాణికులు.

# రెండు రోజుల్లో రూ.71 వేల కోట్ల లాభం

ముంబై : దేశంలోని అతిపెద్ద కంపెనీ రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు మరోసారి ఊపందుకున్నాయి. గత రెండు రోజుల్లో కంపెనీ షేర్లు 4 శాతానికి పైగా ఎగిశాయి. కంపెనీకి చెందిన 36 లక్షల మంది వాటాదారులు భారీ లాభాలను ఆర్జించారు. రెండు రోజుల్లో కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.71 వేల కోట్లు పెరిగింది. ఆ తర్వాత దేశంలోనే అతిపెద్ద కంపెనీ మార్కెట్ క్యాప్ మరోసారి రూ.17 లక్షల కోట్లు దాటింది. గతేడాది కంపెనీ షేర్లు ఇన్వెస్టర్లకు ప్రతికూల రాబడులను అందించాయి. ఇన్వెస్టర్లకు కంపెనీ షేర్లు నష్టాలను కలిగించడం కొన్నాళ్ల తర్వాత కనిపించింది. స్టాక్ మార్కెట్‌లో కంపెనీ గణాంకాలు ఎలా కనిపిస్తున్నాయో చూద్దాం.ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు వరుసగా రెండో రోజు కూడా పెరిగాయి. అది కూడా ట్రేడింగ్ రోజులో సెన్సెక్స్, నిఫ్టీలు పూర్తి ఒత్తిడిలో ఉన్నప్పుడు కూడా రిలయెన్స్ షేర్లు లాభాలను చూశాయి. స్టాక్ మార్కెట్ ముగిసిన తర్వాత రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు 1.70 శాతం లాభంతో రూ.1,262 వద్ద ముగిశాయి. ట్రేడింగ్ సెషన్‌లో రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు కూడా రూ.1,270.70 వద్ద గరిష్ట స్థాయికి చేరాయి. అయితే, కంపెనీ షేర్లు ఒక రోజు ముందు రూ.1,240.90 వద్ద ముగియగా, బుధవారం రూ.1,251.20 వద్ద పెరుగుదలతో ప్రారంభమయ్యాయి. ముగింపు ధరను బట్టి లెక్కిస్తే, రెండు రోజుల్లో రిలయన్స్




ఇండస్ట్రీస్ షేర్లలో 3.59 శాతం పెరుగుదల కనిపించింది. బుధవారం గరిష్ఠ స్థాయి నుంచి లెక్కిస్తే, రెండు రోజుల్లో కంపెనీ షేర్లు 4.30 శాతం వరకు పెరిగాయి. సోమవారం కంపెనీ షేర్లు రూ.1,218.20 వద్ద ముగియగా, బుధవారం కంపెనీ షేర్లు రూ.1,270.70కి చేరాయి. ఈ కాలంలో కంపెనీ షేర్లలో రూ.52.5 పెరుగుదల కనిపించింది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. రాబోయే రోజుల్లో కంపెనీ షేర్లు మరింత పెరిగే అవకాశం ఉంది. కంపెనీ షేరు మాత్రం 52 వారాల గరిష్ఠ స్థాయి కంటే 21.56 శాతం దిగువన ట్రేడవుతోంది. అంటే కంపెనీ షేర్లు ఇప్పటికీ రికార్డు స్థాయి కంటే రూ.346.95 దిగువన ట్రేడవుతున్నాయి. జూలై 8న కంపెనీ షేర్లు 52 వారాల గరిష్ఠ స్థాయి రూ.1,608.95కి చేరాయి. కాగా డిసెంబర్ 20న కంపెనీ షేర్లు 52 వారాల కనిష్ట స్థాయి రూ.1,202.10కి చేరాయి. కొన్నాళ్ల తర్వాత, గతేడాది కంపెనీ షేర్లు ఇన్వెస్టర్లకు ప్రతికూల రాబడులను అందించాయి. రెండు రోజుల్లో కంపెనీ మార్కెట్ క్యాప్ భారీగా లాభపడింది. డేటా ప్రకారం, సోమవారం కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.16,48,448.55 కోట్లు. రెండు రోజుల్లో రూ.17,19,490.70 కోట్లకు పెరిగింది. అంటే రెండు రోజుల్లో ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ క్యాప్ రూ.71,042.15 కోట్లు పెరిగింది. అయితే, 52 వారాల గరిష్ట సమయంలో కంపెనీ మార్కెట్ క్యాప్ రికార్డు స్థాయి రూ.21,77,205.13 కోట్లకు చేరుకుంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.4,57,714.43 కోట్లుగా ఉంది.

## రూ.1,033 కోట్లతో శబరిమల అభివృద్ధి



**తిరువనంతపురం:** కేరళలోని ప్రసిద్ధ శబరిమలను రూ.1,033.62 కోట్లతో అభివృద్ధి చేయనున్నారు. దీనికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను ఆ రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది. సన్నిధానం, పంపా, ట్రక్ రూట్ వంటి కీలక ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి బ్లూప్రింట్ రూపొందించారు. మొత్తం రూ.778.17 కోట్ల వ్యయంతో సన్నిధానం ప్రాంతాన్ని మూడు దశల్లో అభివృద్ధి చేయనున్నారు. మొదటి దశ పనులకు రూ. 600.47 కోట్లు, 2028–2033 మధ్య చేపట్టనున్న రెండో దశ పనులకు రూ. 100.02 కోట్లు, 2034–39 మధ్య చేపట్టనున్న మూడో దశ పనులకు రూ.77.68 కోట్లు కేటాయించనున్నారు. కాగా, అయ్యప్ప స్వామి సన్నిధానం ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాముఖ్యతకు భంగం కలుగకుండా లేఅవుట్ ప్లాన్ రూపొందించినట్లు కేరళ ప్రభుత్వం తెలిపింది. ఈ ప్రాంతాన్ని ఎనిమిది జోన్‌లుగా విభజించినట్లు పేర్కొంది. మకరవిళక్కు (మరక జ్యోతి) దృశ్యాలు కనిపించేలా, భక్తుల రద్దీని నియంత్రించేలా రెండు ఓపెన్ ప్లాజాలు నిర్మించనున్నట్లు వెల్లడించింది. మరోవైపు అటవీ మార్గంలో ప్రయాణించే యాత్రికుల సురక్షితం, సౌకర్యం కోసం వాహన రూట్ లేఅవుట్ ప్లాన్‌ను రూపొందించారు. ఈ మార్గంలో షెల్టర్లు, విశ్రాంతి భవనాలు నిర్మిస్తారు. రోడ్డుకు రెండు వైపులా అత్యవసర వాహన లేన్, పర్యావరణ పునరుద్ధరణ కోసం బఫర్ జోన్‌లతో ప్రణాళికలు సిద్ధం చేశారు. రూ. 47.97 కోట్ల వ్యయంతో ట్రక్ రూట్ అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. తొలి దశ పనులకు రూ.32.88 కోట్లు, రెండో దశ పనులకు రూ.15.50 కోట్లు కేటాయించనున్నారు. కాగా, పంపా అభివృద్ధికి రూ.207.48 కోట్లు ఖర్చువుతుందని అంచనా వేశారు. మొదటి దశకు రూ. 184.75 కోట్లు, 2028–33 మధ్య రెండో దశ పనులకు రూ.22.73 కోట్లు కేటాయిస్తారు. శబరిమల మాస్టార్ ప్లాన్ ప్రకారం పంపా, ట్రక్ రూట్ అభివృద్ధికి కలిపి మొత్తం రూ. 255.45 కోట్లు ఖర్చువుతుందని అంచనా వేశారు.

## ఢిల్లీలోని సీఎం బంగ్లాపై రాజకీయం

**న్యూఢిల్లీ :** ప్రస్తుతం ఢిల్లీ ముఖ్యమంత్రి నివాసం దగ్గర హైడ్రామా కొనసాగుతోంది. 2025 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ఇప్పుడు నెల రోజుల కంటే తక్కువ సమయం ఉంది. మరోవైపు ఆమ్ ఆద్మీ పార్టీ, బీజేపీ మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణల పర్వం కొనసాగుతోంది. ఢిల్లీ ఎన్నికల్లో గెలవడానికి బీజేపీ తీవ్రంగా ప్రయత్నాలు చేస్తోంది. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధినేత అరవింద్ కేజ్రీవాల్ సీఎం అధికారిక బంగ్లాను విలాసవంతంగా అప్‌గ్రేడ్ చేయడానికి ప్రజా ధనాన్ని ఖర్చు చేస్తున్నారని బీజేపీ ఆరోపణలకు గుప్పిస్తుంది. ఈ సందర్భంలో ఆప్ ఎంపీ సంజయ్ సింగ్, ఢిల్లీ మంత్రి సౌరభ్ భరద్వాజ్ మీడియా ప్రతినిధులతో కలిసి బంగ్లా వద్దకు చేరుకుని, 'మేము నిజం చూపిస్తాం' అని అన్నారు. అయితే, శాంతిభద్రతల సమస్యల కారణంగా పోలీసులు వారిని ఆపారు. పోలీసులు తమను ఎందుకు ఆపుతున్నారని అడుగుతూ ఆప్ నాయకులు ఆందోళనకు దిగారు. ఢిల్లీ సీఎం బంగ్లాలో బంగారు టాయిలెట్, స్విమ్మింగ్ పూల్, మినీబార్ ఉన్నాయని బిజెపి ఆరోపిస్తుంది. అంతకుముందు మంగళవారం ఢిల్లీ సీఎం అతీషి తనకు సీఎం బంగ్లాను లాక్కున్నారని ఆరోపించారు. అయితే ముఖ్యమంత్రులకు బంగ్లాలు ఎలా కేటాయిస్తారో తెలుసా?ఆప్ నేతలు సంజయ్ సింగ్, సౌరభ్ భరద్వాజ్ బుధవారం ఉదయం సీఎం నివాసానికి చేరుకున్నారు. పోలీసులు వారిని ఎక్కడ అడ్డుకున్నారు. సాక్షాత్తూ సీఎం నివాసాన్ని శీష్ మహల్ అని, సీఎం నివాసంలో బంగారంతో తయారు చేసిన టాయిలెట్, బార్, స్విమ్మింగ్ పూల్ ఉన్నాయని ఆరోపణలను బట్టబయలు చేసేందుకు ఆప్ పార్టీ నేతలు సీఎం సభకు వెళ్లారు. పోలీసులు అడ్డుకోవడంతో ఆప్ నేతలు సంజయ్ సింగ్, సౌరభ్ భరద్వాజ్ సీఎం నివాసం ఎదుట నిరసనకు దిగారు. రెండోసారి కూడా తనకు సీఎం నివాసం ఇవ్వలేదని, తనను నివాసం నుంచి గెంటేశారని గతంలో సీఎం అతిషి పేర్కొన్నారురాజధాని ఢిల్లీలో పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ (పిడబ్ల్యుడి) ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితో సహా మంత్రులందరికీ బంగ్లాలను కేటాయిస్తుంది. అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా తర్వాత అతిషి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పుడు, పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ (పిడబ్ల్యుడి) వారికి సివిల్ లైన్స్, 6 ఫ్లాగ్ స్టాఫ్ రోడ్‌లో ఉన్న ముఖ్యమంత్రి నివాసాన్ని కేటాయించింది. అయితే ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి నివాసం ఆమ్ ఆద్మీ పార్టీ, భారతీయ జనతా పార్టీల మధ్య రాజకీయ సమస్యగా మారింది. దీనికి సంబంధించి రెండు పార్టీల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు కొనసాగుతున్నాయి. సీఎం అతిశికి రెండుసార్లు సీఎం నివాసం కేటాయించినా తీసుకోలేదని బీజేపీ ఆరోపించింది.అన్ని రాష్ట్రాల్లో ముఖ్యమంత్రి, మంత్రుల నివాసాల కేటాయింపు కోసం శాఖలు ఉన్నాయి. ఉదాహరణకు, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్‌తో సహా అనేక రాష్ట్రాల్లో. ఇది రాష్ట్ర రెవెన్యూ శాఖ బాధ్యత. ముఖ్యమంత్రి, మంత్రుల నివాసాలను కేటాయించేది రాష్ట్ర రెవెన్యూ శాఖ ..

## శివంగిలా...సుశీలా

జైపూర్ : శివంగిలాగా బౌలింగ్ చేసే ఆ బాలిక పేరు సుశీలా మీనా ఈమె టాలెంట్ ను సోషల్ మీడియా వేదికగా దిగ్గజ ఇండియన్ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ వెలుగులోకి తెచ్చాడు. దీంతో ఆనాటి నుంచి సుశీలా మీనా సోషల్ మీడియాలో ట్రెండ్ సెట్ అయింది. ఈమె గురించి చాలామంది ఆరా తీయడం మొదలుపెట్టారు. అలా ఒక్కసారిగా వెలుగులోకి వచ్చింది. సుశీలా మీనా రాజస్థాన్ రాష్ట్రంలో పేద కుటుంబంలో జన్మించింది. అయినప్పటికీ క్రికెట్ మీద ఆమెకు విపరీతమైన ఇష్టం. అందువల్లే అవకాశం వచ్చిన ప్రతి సందర్భంలో తన టాలెంట్ ను నిరూపించుకుంది. అయితే ఆ అమ్మాయి చేస్తున్న బౌలింగ్ సచిన్ టెండూల్కర్ కు ఆసక్తి కలిగించింది. అందువల్లే ఆమె బౌలింగ్ చేస్తున్న వీడియోను తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకున్నాడు. అది కాస్త మిలియన్ వ్యూస్ సొంతం చేసుకు. దీంతో ఒక్కసారిగా ఆమె గురించి దేశవ్యాప్తంగా చర్చ మొదలైంది. ఈక్రమంలో కేంద్ర క్రీడల శాఖ మంత్రి రాజవర్ధన్ సింగ్ రాథోడ్ ఇటీవల రాజస్థాన్ రాష్ట్రంలో పర్యటించారు. ఆ సమయంలో సుశీల తో సరదాగా క్రికెట్ ఆడారు. సుశీల వేసిన ఒక బంతి రాజ వర్ధన్ సింగ్ రాథోడ్ బ్యాట్ మధ్యలో నుంచి వెళ్లి వికెట్లను పడగొట్టింది. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాలలో పెను సంచలనంగా మారింది.సుశీలలో ఉన్న ప్రతిను చూసిన రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్( ఆమెకు ట్రైనింగ్ ఇచ్చేందుకు ముందుకు వచ్చింది. దీనికి సంబంధించి అయ్యే ఖర్చును మొత్తం రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్ భరిస్తోంది. సుశీలలో అద్భుతమైన ప్రతిభ ఉందని.. ఆ ప్రతిభకు సరైన శిక్షణ తోడైతే ఆమె అద్భుతంగా రాణిస్తుందని మాజీ క్రికెటర్లు వ్యాఖ్యానిస్తున్నారు. " సుశీల వయసు చిన్నదే. అయినప్పటికీ ఆమె బౌలింగ్ వేసే విధానం అద్భుతం. అందువల్లే సచిన్ టెండూల్కర్ మనసును చూరగొన్నది. తన ఏకంగా ఆమె వీడియోను తన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆమె బౌలింగ్ వేసే విధానం ఎంత నచ్చితే సచిన్ ఆ పని చేశారో అర్థం చేసుకోవచ్చు. సుశీలకు ఇదేవిధంగా ట్రైనింగ్ ఇస్తే ఆమె భవిష్యత్ కాలంలో టీమిండియా మహిళల జట్టును కచ్చితంగా లీడ్ చేయగలుగుతుంది. ఎందుకంటే ఆమె మట్టిలో పుట్టిన మాణిక్యం. కచ్చితంగా క్రికెట్ కు సరికొత్త సొబగులు అద్దుతుంది. ఇందులో ఏమాత్రం అనుమానం లేదని" మాజీ క్రికెటర్లు వ్యాఖ్యానిస్తున్నారు.రాజస్థాన్ బాలిక సుశీల మీనా.. అచ్చం జహీర్ ఖాన్ మాదిరిగా బౌలింగ్ వేస్తూ అదరగొడుతోంది. గతంలో ఈమె టాలెంట్ ను సచిన్ బయటపెట్టాడు. తాజాగా ఈ బాలిక బౌలింగ్లో కేంద్రమంత్రి రాజ్య వర్ధన్ సింగ్ రాథోడ్ ను క్లీన్ బౌల్డ్ చేసింది.

# హైడ్రా తరహా..అత్తాపూర్ లో అక్రమ నిర్మాణాలు కూల్చివేతలు..







**కోట్ల రూపాయల విలువ చేసే దేవాదాయశాఖ భూములు కాపాడిన అధికారులు..**

**రాజేంద్రనగర్,జనవరి 09** జీహెచ్ఎంసీ పరిధిలో హైడ్రా తరహాలో కూల్చివేశారు. కోట్ల రూపాయల విలువ చేసే దేవాదాయ శాఖ భూములు కబ్జా కావడంతో హైకోర్టు ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శేఖర్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ లో గురువారం పోలీస్ బందోబస్తు మధ్య జెసిబిలతో కూల్చివేశారు.నాలుగు ఎకరాలలో వెలసిన అక్రమ నిర్మాణాల కూల్చివేతలు అనంత పద్మనాభ స్వామి ఆలయానికి సంబంధించిన భూములు కబ్జాకు గురైనట్లు దేవాదాయ శాఖ అధికారులు గుర్తించారు.పలు సార్లు నోటీసులు జారీ చేసినా ఎవరు స్పందించకపోవడంతో రంగంలోకి దిగిన అధికారులు జేసీబీలతో అక్రమంగా వెలసిన షెడ్డులను తొలగించారు.దీంతో స్థానికులకు, అధికారులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది.భారీ పోలీస్ బందోబస్తు నడుమ అధికారుల బృందం అక్రమకట్టడాలను తొలగించారు.ఈ భూములకు సంబంధించి కేసులు కోర్టులో పెండింగ్ ఉండగా ఎలా కులుస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామికి పాదపూజ

**జూలకంటి(కండక్టర్)సంగమేశ్వర్...**

**కొల్చారం,జనవరి09(సూర్య రేఖ)** కొల్చారం మండల కేంద్రంలోని జూలకంటి సంగమేశ్వర్ కండక్టర్ స్వగృహంలో సత్యనారాయణ స్వామి వ్రతం శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారికి పాదపూజ,అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం పాదపూజ కార్యక్రమంలో భాగంగా శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారు భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ..కృతజ్ఞత ప్రత్యేక వ్యక్తీకరణ,పాదపూజ గౌరవనీయమైన ఆధ్యాత్మిక మార్గదర్శికి కృతజ్ఞతలు తెలిపేటప్పుడు ఈ అభ్యాసం చేయడం ఆచారమన్నారు. సంస్కృతంలో,పద పదం పాదం పాదాలను సూచిస్తుందన్నారు.మనం గౌరవించే వ్యక్తిని పాద పూజ అంటారని, సదాశివుడు శ్రీ గురుగీతగా పిలవబడే ఆగమంలో దేవికి ధ్యానంల గురోమృతి పూజిమ్ల గురో పద మంత్ర మాల గురోర్వ్య ముక్తింల గురో కృపా అని వెల్లడిస్తుంది. ఆరాధన ప్రారంభ మూలం గురుపాదం, గురువు యొక్క పాదాలు, మంత్రానికి మూలం గురు వాక్యం, గురువాక్యం.గురు మూర్తి, గురువు యొక్క మూర్తీభవించిన రూపం,ధ్యానం (ధ్యానం) మూలం మరియు సారాంశమన్నారు. గురుకృపా,గురువు దయ, కరుణ స్వాతంత్ర్యానికి ప్రారంభ కారణమన్నారు. ఈ కార్యక్రమంలో అశేష భక్తజనంతో పాటు దేవన్నగారి శేఖర్,



జులకంటి నాగేందర్, ముత్యం ప్రవీణ్ కుమార్,కరెంట్ రాజా గౌడ్,నెల్లికిష్టయ్య చౌరిగారి చిన్న రాములు, శ్రీహరి గౌడ్,గజిని వెంకట్ గౌడ్,రామకృష్ణ గౌడ్,గంగసాని మహేశ్వర్ రెడ్డి,అశోక్ గౌడ్, బొజ్జ వెంకటరమణ రేగళ్ల ఆనంద్, నాగరాజ్, జూలకంటి సంగమేశ్వర్,పాండురంగ చారి,తమ్మలి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కేసుల నుంచి బయిట పడేదెలా..

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై వరసగా ఫిర్యాదులు అందుతున్నాయి. ఆయన పదేళ్ల కాలంలో ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించారని అందరికీ తెలిసిందే. పేరుకు ముఖ్యమంత్రి కేసీఆర్ అయినా ఎక్కువగా నిర్ణయాలు కేటీఆర్ తీసుకునే వారు అని అందరూ ఒప్పుకునే విషయమే. కేసీఆర్ ప్రగతి భవన్ బయటకు రారు. సచివాలయానికి కూడా ఆయన రాక అరుదుగా ఉండేది. అందుకే కేటీఆర్ పైనే ఎక్కువ మంది ఆధారపడే వారు. ఆయన చెప్పినట్లుగానే అధికారులు సయితం నిర్ణయం తీసుకునేవారు. ఇది అందరికీ తెలిసిందే. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు సయితం కేటీఆర్ ఆదేశాల ప్రకారం నడుచుకునే వారు. ఆయన తీసుకునే నిర్ణయమే ఫైనల్ అయ్యేది. ఒకరకంగా చెప్పాలంటే కేటీఆర్ షాడో సీఎంగా చెలాయించారన్నది అందరికీ తెలిసిన విషయమే. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆయనపై వరసగా కేసులు నమోదవుతున్నాయి. ఫార్ములా ఈ రేసు కేసులో కూడా క్విడ్ ప్రోకో జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపిస్తుంది. ఏసీబీ ఈ మేరకు కేసు నమోదు చేసింది. రేపు విచారణకు వెళ్లాల్సి ఉంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్మూలా ఈ కారు రేసు వ్యవహారంలో నిబంధనలకు విరుద్ధంగా ఈఎఫ్ఓకు నిధులు బదలాయింపు.. అగ్రిమెంట్‌కు ముందే నిధులు చెల్లింపు వల్ల ప్రభుత్వ ఖజానాకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఏసీబీ ఆరోపిస్తుంది. అదే సమయంలో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు కూడా విచారణ చేస్తున్నారు. అవుటర్ రింగ్ రోడ్డు అక్రమాణలపై అవినీతి జరిగిందని బీసీ నేత యుగంధర్ గౌడ్ ఏసీబీకి ఫిర్యాదు చేశారు. ఓఆర్ ఆర్ టెండర్లలో 7,380 కోట్ల మేరకు అవినీతి జరిగిందంటూ అందిన ఫిర్యాదు కూడా కేటీఆర్ మెడకు



చుట్టుకునే అవకాశాలు లేకపోలేదు. అయితే ఇప్పటివరకూ ఏసీబీకి ఫిర్యాదు మాత్రమే అందింది. కేసు ఇంకా నమోదు చేయలేదు. ఇంత పెద్దమొత్తంలో నిధులు దుర్వినియోగం జరిగాయన్న ఫిర్యాదు అందడంతో ఖచ్చితంగా ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసే అవకాశాలున్నాయని అధికారులు చెబుతున్నారు. దీంతో కేటీఆర్ పై వరస కేసులు నమోదయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అదే సమయంలో దీంతో పాటు మరికొందరు కూడా కేటీఆర్ పై ఫిర్యాదు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఓఆర్ఆర్ లో జరిగిన అవీనీతిపై ఈడీకి కూడా ఫిర్యాదు చేశారు.

## పోలీసు సేవల ఫీడ్‌బ్యాక్ కోసం క్యూఆర్ కోడ్..

**క్యూఆర్ కోడ్ ఆఫ్ సిటిజెన్ పోస్టర్లను ప్రారంభించిన జిల్లా ఎస్పీ**





**మెదక్,జనవరి09(సూర్యరేఖ)** పోలీసుల పనితీరు,పోలీసులపై ప్రజల్లో ఉన్న అభిప్రాయాల ను తెలుసుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పోలీసు శాఖ రూపొందించిన క్యూఆర్ కోడ్ ఆఫ్ సిటిజెన్ పోస్టర్లను జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు.డీజీపీ కార్యాలయం హైదరాబాదు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ కమిషనర్లు,జిల్లాల ఎస్పీ లతో గురువారం జరిగిన సమావేశం డీజీపీ డాక్టర్ జితేందర్ క్యూఆర్ కోడ్ ఆఫ్ సిటిజెన్ పోస్టర్లను లాంఛనంగా ప్రారంభించారు. బాధితులు సమస్యలు విన్నవించేందుకు పోలీస్‌స్టేషన్లకు వెళ్లిన అనంతరం పోలీసు సిబ్బంది వ్యవహరించిన తీరు,ఫిర్యాదులు మొదలు పాస్‌పోర్ట్ వేరిఫికేషన్,ఈ – చలాన్,ఎఫ్ ఐఆర్,ఇతర సేవల గురించి పోలీస్ సిబ్బందిపై ప్రజలకు ఉన్న అభిప్రాయాలను సేకరించేందుకు క్యూఆర్‌కోడ్ అందుబాటులో తీసుకొని రావడం జరిగిందని,ఈ పోస్టర్లు పోలీస్ కమిషనర్ కార్యాలయంతో పాటు అన్ని పోలీస్ స్టేషన్లు,సర్కిల్ ఇన్స్‌పెక్టర్,డిఎస్పి కార్యాలయల్లో స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.అన్ని పోలీస్ స్టేషన్లలో అందుబాటులో వుండే క్యూఆర్ కోడ్ ఆఫ్ సిటిజెన్ ప్రజలు సద్వినియోగం చేసుకొని అబిప్రాయాలు తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆధనపు ఎస్.మహేందర్,మెదక్ టౌన్ డిఎస్పి ఎస్పీ ప్రసన్న కుమార్,తూప్రాన్ డిఎస్పీ వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎకేసీఆర్ మిస్సింగ్ ప్రకటనల కలకలం

హైదరాబాద్ : బీఆర్ఎస్ పార్టీకి తెలంగాణ బీజేపీ భారీ షాకిచ్చింది. ఏకంగా మాజీ సీఎం కేసీఆర్ కనిపించడం లేదంటూ, ఓ పోస్టర్ ను రిలీజ్ చేసిన బీజేపీ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. తెలంగాణ ఎన్నికల అనంతరం మాజీ మంత్రి కేసీఆర్ పార్టీ వ్యవహారాలు చూస్తున్నట్లుగా భావించవచ్చు. కానీ ఒక్కసారి మాత్రమే అసెంబ్లీ వైపుకు వచ్చిన కేసీఆర్, మరలా అటువైపు కూడ రాలేదు. అసెంబ్లీ సమావేశాల సమయంలో మాత్రం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు.ఇటీవల అసెంబ్లీ సమావేశాలకు వస్తారని అందరూ భావించారు కానీ అలా జరగలేదు. అలాగే మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంతాపం తెలిపేందుకు స్పీకర్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అందుకు కూడ కేసీఆర్ గైర్హాజరయ్యారు. ముందుగా బీఆర్ఎస్ నేతలు మాత్రం ఆరోజు తప్పక వస్తారని కూడ భావించారు. కానీ కేసీఆర్ రాకపోవడంతో, పార్టీ నేతలు కూడ షాక్ కు గురయ్యారట. ఎన్నికల సమయం నుండి కేసీఆర్ కంటే కేటీఆర్ స్పీడ్ పెంచి పార్టీ వ్యవహారాలు చూస్తున్నారు. అంతలోనే ఎమ్మెల్సీ కవితకు కూడ బెయిల్ రావడంతో వీరిద్దరూ, జిల్లాల పర్యటనలు కూడ సాగిస్తున్నారు. తాజాగా ఫార్ములా ఈ కార్ రేస్ కు సంబంధించి కేటీఆర్ పై కేసు కూడ నమోదైంది. ప్రస్తుతం ఈ విషయం న్యాయస్థానం వరకు వెళ్ళింది.ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో కేసీఆర్ బయటకు వస్తారని అందరూ భావించారు. అంతేకాదు పలుమార్లు కేసీఆర్ అసెంబ్లీకి రావాలని సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి కూడ పలుమార్లు బహిరంగ సభ వేదికల ద్వార కోరారు. తమ ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇవ్వాలని కూడ సీఎం కోరారు. వాటికి కేసీఆర్ నుండి ఎటువంటి స్పందన కనిపించకపోగా, కేటీఆర్ మై హూనా అంటూ స్పందించారు. తాజాగా ఇదే విషయంపై బీజేపీ ఓ ట్వీట్ చేసింది.పదేళ్ల అధికారం అనుభవించిన మాజీ సీఎం కేసీఆర్ కనుబడుట లేదని, ఆయన హోదా ప్రతిపక్ష నేత అంటూ పోస్టర్ ను బీజేపీ విడుదల చేసింది. తెలంగాణను పదేళ్లు దోచుకొని, ప్రజలు ఓడిస్తే ప్రతిపక్షంలో కూడ కూర్చోకుండ కాంగ్రెస్ ను ప్రశ్నించకుండ ఉన్నట్లు పోస్టర్ లో ప్రచురించారు. బీజేపీ సోషల్ మీడియా ద్వార విడుదలైన ఈ పోస్టర్ ఇప్పుడు వైరల్ గా మారింది. మరి దీనికి బీఆర్ఎస్ రిప్లై ఎలా ఉంటుందో వేచిచూడాలి.

## 20 నాటికి భరోసా లబ్దిదారుల జాబితా



**నల్గొండ :** తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా నిధులను ఈ నెల 26వ తేదీ నుంచి రైతుల ఖాతాల్లో జమ చేయనుంది. అయితే ఇప్పటికే దీనికి సంబంధించిన విధివిధానాలకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. పూర్తిగా వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా నిధులు వర్తిస్తాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. రాళ్లు, రప్పలు, కొండలు, గుట్టలు కాకుండా, రియల్ ఎస్టేట్ వెంచర్లకు ఉపయోగించిన భూమిని మినహాయించి మిగిలిన అన్ని భూములకు ఈ రైతు భరోసాను అమలు చేయనున్నట్లు ప్రకటించారు. ప్రతి రైతు ఖాతాలో పన్నెండు వేల రూపాయలు దీంతో పాటు వ్యవసాయ కూలీలకు కూడా పన్నెండు వేల రూపాయలు ఇస్తున్నట్లు ప్రకటించారు. ముఖ్యమంత్రి ప్రకటన చేసిన వెంటనే వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో పర్యటిస్తూ వ్యవసాయ యోగ్యమైన భూముల వివరాలను సేకరిస్తున్నారు. అలాగే లబ్దిదారుల వివరాలను కూడా నోట్ చేసుకుంటున్నారు. కానీ పంట భూముల్లో వేయకపోయినా ఆ భూమి వ్యవసాయ యోగ్యమైనదిగా ఉంటే చాలు దానికి రైతు భరోసా నిధులు ఇవ్వాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించినట్లు తెలిసింది. పంట ఎప్పుడు వేశారన్నది కాకుండా.. ఎప్పుడైనా పంట వేసుకునే అవకాశం ఉన్న భూములన్నింటికీ రైతు భరోసా నిధులను ఆ యా రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. జనవరి 26వ తేదీ నుంచి రైతుల ఖాతాల్లో విడతల వారీగా ఈ నిధులను జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అరవై లక్షల మంది వరకూ... ఈ పథకం కింద దాదాపు అరవై లక్షల మంది రైతుల వరకూ లబ్ది పొందే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రభుత్వం ఇప్పటికే కిందిస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 20వ తేదీ నాటికి లబ్దిదారుల జాబితాను తయారు చేసి ప్రభుత్వానికి పంపాలని ఆదేశించింది. తొలి విడతగా ఎకరానికి ఆరు వేల రూపాయలు చెల్లించనున్నారు. అలాగే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద వ్యవసాయ కూలీలలకు కూడా రెండు విడతలుగా నగదు చెల్లించాలని నిర్ణయించారు. ఇందుకోసంఇప్పటికే నిధులను కూడా సిద్ధం చేశారు. ఒక్క వ్యవసాయ కూలీలకు ఇచ్చే ఆత్మీయ భరోసాకు 700 కోట్ల రూపాయలు అవసరమవుతాయని అంచనా వేసి ఈ మేరకు నిధులను సిద్ధం చేసి పెట్టింది. రైతు భరోసాకు సంబంధించి త్వరలోనే మార్గదర్శకాలను అధికారికంగా ప్రభుత్వం విడుదల చేయనుంది

# సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు తెలియపరిచే ప్రయత్నమే సంక్రాంతి ముగ్గుల పోటీలు





**నవయువ యూత్ క్లబ్ అధ్యక్షుడు ఏర్వ కుమారస్వామి**

**రాజేంద్రనగర్,జనవరి09** నవయువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మన సంస్కృతి,సాంప్రదాయాలను విద్యార్థులకు తెలియపరిచే ప్రయత్నమే సంక్రాంతి ముగ్గుల పోటీలని నవ యువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏరువ కుమారస్వామి అన్నారు.గురువారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని నవయువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మైలార్ దేవులపల్లి డివిజన్ బుద్వేల్ నేతాజీనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన విద్యార్థులకు పోటీలను చేపట్టారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఎంతో ఇష్టంగా సంక్రాంతి ముగ్గులను వేశారన్నారు. అనంతరం న్యాయ నిర్ణయితలు విజేతలను ఎంపిక చేశారు.మొదటి బహుమతి ఐదవ తరగతికి చెందిన మనీషా,రెండో బహుమతి నాలుగవ తరగతికి చెందిన హర్షిత,మూడో బహుమతి మూడో తరగతికి చెందిన శ్రీ జ్యోతి,ప్రోత్సాహక బహుమతులు అనుకుమారి, భారతి, కుమారి, వరలక్ష్మి, తానియాలు గెలుపొందారు.ఈ సందర్భంగా యూత్ క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ...ఇలాంటి కార్యక్రమాల ద్వారా తమ వంతుగా సమాజంలో సంస్కృతి, సాంప్రదాయాల ప్రాముఖ్యతను తెలియజేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత బిజీ జీవితంలో సంస్కృతి,సాంప్రదాయాలను తెలియపరిచే వారే కరువయ్యారని అన్నారు.ఈ మేరకు నవ యువ యూత్ క్లబ్ చొరవతో పనిచేయడం జరుగుతుందని వివరించారు. గెలుపొందిన వారికి బహుమతులను శుక్రవారం ఇవ్వనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కిషోర్ రెడ్డి, శ్రీనివాస్,నవీన్ రెడ్డి,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎస్. బాలకృష్ణ, జి.మమత, ఏ.మహేశ్వర్, ఎస్.లక్ష్మి, పి.యాదమ్మ పాల్గొన్నారు.

# జీవితంలో స్థిర పడాలంటే ఇంగ్లీష్ ప్రావీణ్యం తప్పనిసరి.

**ఈ మేరకు ఈఎల్టిఏ చేస్తున్న కృషి మరువలేనిది..**
**డీఈఓ సుసింధర్‌రావు**



**రాజేంద్రనగర్,జనవరి09** ప్రతి ఒక్కరూ మాతృభాష తోపాటు ఆంగ్లం భాషపై పట్టు పెంచుకునేందుకు కృషి చేయాలని రంగారెడ్డి జిల్లా విద్యాధికారి సుశీందర్ రావు అన్నారు.గురువారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని డీఈఓ కార్యాలయంలో ఎస్సీఈఆర్టీ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో నిర్వహించబోయే జిల్లా స్థాయి తెలంగాణ ఇంగ్లీష్ ఒలంపియాడ్ ఉపన్యాస పోటీలకు సంబంధించిన పోస్టర్ ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ...ఈ భాషా పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనాలని అన్నారు. పదవ తరగతి విద్యార్థుల్లో భాషా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని అన్నారు.ఈ మేరకు స్టడీ మెటీరియల్ విడుదల చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.ఈ మేరకు పనిచేస్తున్న ఈఎల్టిఏను అభినందించారు.విద్యార్థులు మాతృభాషతోపాటు ఆంగ్లంపై పట్టు పెంచుకోవాలని సూచించారు.జీవితంలో స్థిరపడాలంటే ఇంగ్లీష్ ప్రావీణ్యం ఎంతో అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈఎల్టీఏ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మొగులయ్య,ప్రధాన కార్యదర్శి సలోమి స్నేహలత, కోశాధికారి జి.వీరప్ప,మీడియా ఇంచార్జ్ లక్ష్మణ్,స్టేట్ కౌన్సిలర్ కృష్ణయ్య, రజిని,జిల్లా కార్యవర్గ సభ్యులు బాలాజీ,స్వప్న తదితరులు పాల్గొన్నారు.


# కామారెడ్డి లో సంచలనం

## నకిలీ డాక్టర్ అరెస్ట్.



**కామారెడ్డి,జనవరి09(సూర్య రేఖ)** కామారెడ్డిలో డాక్టర్ నని నమ్మించి పలు ఆసుపత్రిలో చేరి వైద్యం చేసిన నకిలీ డాక్టర్ గుట్టును పోలీసులు రట్టు చేశారు.తనకు తెలిసిన ఆర్ఎంపీల వద్ద చికిత్స ఎలా చేయాలో వివరాలు తెలుసుకొని కామారెడ్డితో పాటు పలు ప్రాంతాల్లో వైద్యునిగా చేరి చికిత్సలు అందిస్తున్న నకిలీ డాక్టర్ని కామారెడ్డి పోలీసులు అరెస్టు చేశారు.తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఫిర్యాదు మేరకు నకిలీ వైద్యున్ని గుర్తించి అరెస్టు చేసినట్లు ఏఎస్పి చైతన్య రెడ్డి తెలిపారు.గురువారం కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె వివరాలు వెల్లడించారు.మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన ముల్కల రవీందర్ డిగ్రీ ఫెయిలయ్యాడు.డబ్బు సంపాదనే లక్ష్యంగా స్థానికంగా ఉండే ఆర్ఎంపి వైద్యుల వద్ద చికిత్స ఎలా చేస్తారో తెలుసుకొని తాను గాంధీ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ చదివానని,కుటుంబ సభ్యులతో పాటు అందరిని నమ్మించాడు.తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఇచ్చే సర్టిఫికెట్లను ఆన్లైన్లో పరిశీలించి తన పేరుకు దగ్గరగా ఉన్న రవీందర్ రెడ్డి అనే పేరుతో ఉన్న సర్టిఫికెట్ డౌన్లోడ్ చేసుకొని తన పేరును రవీందర్ రెడ్డిగా ఫోటో షాప్ లో ఆధార్ కార్డు నకిలీ సర్టిఫికెట్ తయారు చేసి ఫోటో మార్పు చేసుకున్నాడు.ఫేక్ సర్టిఫికెట్ తో పాటు కామారెడ్డి స్టార్ హాస్పిటల్లో మార్చి 2023 నుంచి జూలై 2023 వరకు, ఆరోగ్య ఆసుపత్రిలో ఆగస్టు 2023 నుంచి జనవరి 2024 వరకు, ఫిబ్రవరి 2024 నుంచి జూలై 2024 వరకు లింగంపేట భీమరాజు ఆసుపత్రిలో ఆగస్టు 2024 నుంచి డిసెంబర్ 2024 వరకు, తిరిగి మళ్లీ కామారెడ్డిలో స్టార్ హాస్పిటల్ లో ఎంబిబిఎస్ ఎండి జనరల్ మెడిసిన్ పిల్లల వైద్యులుగా కొనసాగాడు. ఖానాపూర్ లోని షణ్ముఖ ఆసుపత్రిలో పిల్లల వైద్యునిగా పనిచేయడానికి ఈనెల 6న అడ్వాన్సుగా రూ.రెండు లక్షలు తీసుకున్నాడు.రవీందర్ రెడ్డి అనే వ్యక్తి అసలు వైద్యుడే కాదని వైద్యునిగా చెలామణి అవుతున్నాడని,తెలంగాణ మెడికల్ అసోసియేషన్ ఫిర్యాదు మేరకు రవీందర్ రెడ్డిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. కాగా అతని వద్ద నుంచి ఫేక్ ఆధార్ కార్డు సర్టిఫికెట్లు, మొబైల్, ఫోన్,లాప్టాప్ స్వాధీనం చేసుకొని కోర్టులో హాజరు పరిచరినట్లు ఏసిపి వెల్లడించారు.ఈ సమావేశంలో కామారెడ్డి పట్టణ రూరల్ సిఐలు చంద్రశేఖర్ రెడ్డి,రామాన్ సిసిఎస్ సిఐ శ్రీనివాస్,కామారెడ్డి దేవునిపల్లి ఎస్సైలు శ్రీరామ్,రాజుతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి పట్టణ అధ్యక్షుడు శీలం అవినాష్ రెడ్డి ఎన్నిక



**రామాయంపేట,జనవరి09(సూర్య రేఖ)** రానున్న సంస్థగా ఎన్నికలకు భారతీయ జనతా పార్టీ తరపున పార్టీ బలోపేతానికి తాను అన్ని విధాల కృషి చేస్తానని రామాయంపేట పట్టణ బిజెపి అధ్యక్షునిగా శీలం అవినాష్ రెడ్డి తెలిపారు.మెదక్ జిల్లా బిజెపి కార్యాలయంలో పార్టీ సంస్థాగత ఎన్నికల కోసం రాష్ట్ర పార్టీ నియమించిన జిల్లా ఎన్నికల ఇంచార్జ్ మీసాల చంద్రయ్య,రామాయంపేట పట్టణ బిజెపి అధ్యక్షునిగా శీలం అవినాష్ రెడ్డిని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా శీలం అవినాష్ రెడ్డి మాట్లాడుతూ..తనను రామాయంపేట పట్టణ బిజెపి అధ్యక్షునిగా నియమించినందుకు బిజెపి జిల్లా నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు శ్రీపాద కప్ మంథని డివిజన్ స్థాయి క్రికెట్ టోర్నీ ప్రారంభం




**పెద్దపల్లి,జనవరి09(సూర్యరేఖ)** రామగిరి మండలం సెంటనరి కాలనీలోని రాణి రుద్రమదేవి స్టేడియంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ శాసనసభాపతి దుద్దిల్ల శ్రీపాదరావు స్మారకార్థం మంథని డివిజన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నేడు ప్రారంభించునున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు.ఈ రోజు ఉదయం10:00గంటలకు రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరుడు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శీను బాబు చేతుల మీదుగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం చేయనున్నట్లు తెలిపారు.కావున రామగిరి మండల మంథని డివిజన్ స్థాయి కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు దుద్దిల్ల అభిమానులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు,ఐఎన్టియుసి నాయకులు,కాంగ్రెస్ పార్టీ అన్ని అనుబంధ,అన్ని విభాగాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.ఎంట్రీ ఫీజు రూ. వెయ్యి రూపాయలుగా నిర్ణయించినట్లు తెలిపారు.

## పూడ్చిన శవానికి పోస్టుమార్టం చేసిన డాక్టర్లు

**తల్లి వైద్యంపై అనుమానంతో కూతురు ఫిర్యాదు**
**పోస్టుమార్టం చేసిన గాంధీ డాక్టర్లు**
**మల్లారెడ్డి ఆసుపత్రిపై చర్యలకు డిమాండ్**
**సుతార్‌పల్లి గ్రామంలో ఘటన**



**రామాయంపేట,జనవరి09(సూర్య రేఖ)** తల్లికి జరిగిన ఆపరేషన్‌తో పాటు వైద్య సేవలపై అనుమానం వ్యక్తం చేస్తూ కూతురు దరఖాస్తు చేయడంతో గాంధీ ఆసుపత్రి డాక్టర్లు, పోలీసులు,రామాయంపేట తహశీల్దార్ ఆధ్వర్యంలో పూడ్చిన తల్లి శవాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిర్వహించిన ఘటన రామాయంపేట మండలం సుతార్‌పల్లి గ్రామంలో జరిగింది.మృతురాలి కూతురు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. సుతార్‌పల్లి గ్రామానికి చెందిన చిన్నవల్లోల్ల లక్ష్మీ వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తుంది. ఆరోగ్యం బాగాలేక పోవడంతో గత ఆగస్టు 31న లక్ష్మీని ఆమె కూతురు అశ్విని మల్లారెడ్డి ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్సలు చేయించింది.మరుసటి రోజు బ్రెయిన్ స్పెషలిస్ట్ డా.సుబ్బారెడ్డి చికిత్స ప్రారంభించే ముందు బ్రెయిన్ ఎక్స్‌రే తీసుకుని ఆపరేషన్ చేయాలని రూ.25 వేల రూపాయలు క్లిప్ ఖర్చవుతుందని చెప్పగా డబ్బు చెల్లించినట్లు తెలిపింది. సెప్టెంబర్ 3న ఆపరేషన్ సక్సెస్ అయ్యిందని,కోలుకోవడానికి ఒకటి రెండు రోజులు వెంటిలేటర్‌పై ఉంచుతామని చెప్పారు.మళ్ళీ సెప్టెంబర్ 6న రిపోర్టులు చూసి వారిని ఒక గదిలో కూర్చోబెట్టి మీ అమ్మ ఆరోగ్యం బాగోలేదని,ఆమె శరీరం సహకరించడం లేదని చెప్పినట్లు తెలిపారు.సెప్టెంబర్ 9న ఉదయం డాక్టర్ సుబ్బా రెడ్డి వచ్చి అమ్మకి స్ట్రోక్ వచ్చిందని చెప్పారని,సెప్టెంబర్ 10 న రూ.78 వేలు చెల్లించిన తర్వాత మీ తల్లిని తీసుకెళ్లమని చెప్పారు.వెంటనే ఐసీయూలోకి వెళ్లి చూడగా తల్లికి ఎలాంటి కదలికలు లేకుండా పడివుండడంతో తాను ఒక్క రూపాయి కట్టనని,తన తల్లిని అప్పగించాలని కోరగా గాంధీ ఆస్పత్రికి తీసుకెళ్లమని సలహా ఇచ్చినట్లు తెలిపింది.తన సంతకం తీసుకుని, ఎలాంటి పేపర్,రిపోర్టు ఇవ్వకుండా తన తల్లిని గాంధీ ఆస్పత్రికి పంపించారు.గాంధీ ఆసుపత్రికి వెళ్లేందుకు సిద్ధమవుతూ అంబులెన్స్ సిబ్బందితో తన తల్లి పరిస్థితిని తనిఖీ చేయగా అప్పటికే చనిపోయి ఉందని వాపోయింది.దీంతో తల్లి మృతదేహాన్ని సుతార్ పల్లి స్వగ్రామానికి తరలించి అంత్యక్రియలు నిర్వహించినట్లు తెలిపింది.మల్లారెడ్డి ఆసుపత్రి యాజమాన్యం ఆమె తల్లి మృతదేహాన్ని వెంటిలేటర్‌పై ఉంచి,ఆమె తల్లి బతికే ఉందని ఆరోగ్యశ్రీ కార్డుపై పూర్తి చికిత్స చేశామని నమ్మించినట్లు ఆరోపించింది.మల్లారెడ్డి ఆసుపత్రి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.తన తల్లి లక్ష్మి మృతి పై కూతురు అశ్విని అనుమానాస్పదంగా ఉందని ఎలాంటి పోస్టుమార్టం కాలేదని గాంధీ ఆసుపత్రి డాక్టర్లకు విచారణ కోసం దరఖాస్తు చేసుకుంది.ఈ విషయంలో రామాయంపేట మండల తహసిల్దార్ రజనీకుమారి ఆధ్వర్యంలో గురువారం గాంధీ ఆసుపత్రి డాక్టర్లు, పోలీసులు సుతార్ పల్లి గ్రామానికి వెళ్లి గ్రామస్తుల సహాయంతో లక్ష్మి సమాధిని జెసిబితో తొలగించి గాంధీ అస్పత్రి డాక్టర్లు పూర్తిస్థాయిలో విచారణ చేసి పోస్టుమార్టం నిర్వహించారు.ఈ పోస్టుమార్టంలో గాంధీ ఆసుపత్రి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మి,సూరారం పోలీస్ స్టేషన్ ఎస్సై వెంకటేష్,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ పంట సాగుపై రైతులకు అవగాహన సదస్సు


**నిజాంపేట,జనవరి09(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి ఆధ్వర్యంలో ఆయిల్ పంట సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి లివ్ పామ్ రిసోర్సెస్ కంపెనీకి సంబంధించి ఆఫీసర్ ప్రశాంత్,కృష్ణ లు హాజరై ఆయిల్ ఫాం పంట సాగుపై రైతులకు అవగాహన కల్పించారు.వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పంట సాగు చెయ్యాలని దీనివల్ల రెట్టింపు ఆదాయం పొందవచ్చని ఒక ఎకరా వరి వేసే నీళ్లతో 5 ఎకరాల ఆయిల్ పంట పండించవచ్చన్నారు. ఆయిల్ పంట సాగు కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెంట్రల్ గవర్నమెంట్ స్కీం కూడా లభిస్తుందని ఆయిల్ ఫామ్ పంట సాగు ఏ విధంగా ఉపయోగపడతాయో రైతులకు వివరించామన్నారు.ఆయిల్ ఫామ్ పంట సాగు చేయుట కొరకు రైతులు ఈ వారం రోజులలోపు రిజిస్ట్రేషన్ చేసుకుంటామని రైతులు వ్యవసాయ అధికారులకు తెలిపారన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ



అధికారులు శ్రీలత, రమ్య,మౌనిక,చల్మెడ గ్రామ తాజా మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి,ఎంపిటిసి బాల్రెడ్డి,రైతులు రత్న గారి రాజశేఖర్ రెడ్డి,బోయిని చంద్రం,ఎర్ర ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 10 నుంచి టాస్క్ ద్వారా వివిధ కోర్సులు శిక్షణకు రిజిస్ట్రేషన్లు ప్రారంభం






**జనవరి 20 నుంచి శిక్షణ తరగతులు ప్రారంభం..**

**పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**పెద్దపల్లి,జనవరి-09(సూర్యరేఖ)**ంజనవరి 10 నుంచి టాస్క్ ద్వారా వివిధ కోర్సులు శిక్షణకు రిజిస్ట్రేషన్లు ప్రారంభం అవుతాయని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపెల్లి జిల్లాలోని నిరుద్యోగ విద్యార్థిని విద్యార్థులు ఇటీవల రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు ప్రారంభించినటువంటి నైపుణ్యాభివృద్ధి కేంద్రం టాస్క్ ద్వారా వివిధ కోర్సులకు సంబంధించి శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్నామని తెలిపారు.ఈ శిక్షణా తరగతులలో ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షలకు నిషినార్థులైన బోధకులచే తరగతులను నిర్వహించడం జరుగుతుందని, అంతే కాకుండా టాస్క్ కేంద్రంతో ఒప్పందం కుదుర్చుకున్న బహుళజాతి సంస్థలలో ఉద్యోగ అవకాశాలను కూడా ఇప్పించడం కోసం జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఔత్సాహికులైన నిరుద్యోగ విద్యార్థులు అందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని,ఆసక్తి కల విద్యార్థులందరూ టాస్క్ కేంద్రానికి వచ్చి తమ పేర్లను నమోదు చేసుకోవాలని, జనవరి 10 నుంచి రిజిస్ట్రేషన్లు ప్రారంభమవుతాయని, అదేవిధంగా తరగతులు జనవరి 20 నుంచి ప్రారంభమవుతాయని,ఇతర వివరములకు పెద్దపల్లి ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో గల టాస్క్ ఆఫీసులో సంప్రదించగలరని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం

**ఇరుముడితో శబరికి తరలిన అయ్యప్ప స్వాములు**



**నిజాంపేట,జనవరి09(సూర్యరేఖ)** మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో అయ్యప్ప స్వాములు 41 రోజుల పాటు మాలాధారణ స్వాములు కటోర ఉపవాస దీక్షలను పూర్తిచేసుకుని గురువారం స్థానిక రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఇరుముడి కార్యక్రమాన్ని గురుస్వామి భీమయ్య ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల మాజీ జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు మాట్లాడుతూ. గ్రామంలో 30 మంది అయ్యప్ప స్వాములు మాలలు ధరించామని,ఇరుముడి కట్టుకుని అయ్యప్ప యాత్రకు బయలుదేరామన్నారు. ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న భక్త జనులకు స్వామివారి కృపా కటాక్షాలు ఉండాలన్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.అయ్యప్ప స్వాములు ఇరుముడిని కట్టుకొని గ్రామ పూరవీధుల గుండా అయ్యప్ప స్వామి భజన సంకీర్తనలతో శోభాయాత్రగా బయలుదేరారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురు స్వాములు తాజా మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు,తీగలఎర్ర గౌడ్,శ్రీనివాస్ గౌడ్,లక్ష్మాగౌడ్, స్వామిగౌడ్,సంతోష్ గౌడ్,వంశిగౌడ్,రమేష్ గౌడ్,లింగంగౌడ్,రెడ్డిశెట్టి రవీందర్,చల్మేటి నరేందర్,భాస్కర్ గౌడ్,దేశెట్టి యాదగిరి,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండి ట్రాఫిక్,రోడ్ సేఫ్టీపై అవగాహన కలిగి ఉండాలి

**రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి..**

**పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్.**



**పెద్దపల్లి,జనవరి09(సూర్యరేఖ)**ంప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ సూచించారు.పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు రోడ్డు భద్రతపై,ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ. లైసెన్స్ లేకుండా మైనర్స్ వాహనాలు నడపరాదు అని అది చట్టప్రకారం నేరం అని సూచించారు.మీ తల్లితండ్రులు,మీ కుటుంబంలో, బంధువులు పెద్దవారు వాహనాలు నడిపేటప్పుడు సీటుబెల్టు,హెల్మెట్లు తప్పనిసరిగా ధరించాలని,ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని అన్నారు.అదేవిధంగా మద్యం తాగి, ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించి వాహనాలు నడిపి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని, మీరు వారికి చెప్పాలని వారికి అవగాహనా కల్పించాలని సూచించారు.విద్యార్థి దశ నుండి ట్రాఫిక్ రూల్స్ పై రోడ్ సేఫ్టీపై అవగాహన ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ జహీద్,కళాశాల ప్రిన్సిపల్ రవీందర్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## తిరుమల స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు ప్రారంభం..



**నిజాంపేట,జనవరి09(సూర్యరేఖ)** మండల పరిధిలోని శ్రీ తిరుమల నాథస్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు ప్రారంభమయ్యాయని గ్రామ పురోహితులు వెంకట రామ్మోహన్ శర్మ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తిరుమల స్వామి ఆలయంలో శుక్రవారం స్వామివారికి ప్రత్యేక అభిషేకం దివ్యాలంకరణ,ఉత్తర ద్వార దర్శనం,సోమవారం గోదాదేవి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని.ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి గ్రామ ప్రజలే కాకుండా మండల ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని ఆ స్వామివారి కరుణాకటాక్షాలు పొందాలన్నారు.

## పోలీస్ సేవలపై ప్రజాభిప్రాయం సేకరణ..

**వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన మల్కాజ్ గిరి ఏసిపి చక్రపాణి**




**ఉప్పల్,జనవరి 09(సూర్యరేఖ)** తెలంగాణ పోలీస్ సేవలపై ప్రజల అభిప్రాయం పోస్టర్ ను రాచకొండ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మల్కాజ్గిరి ఏసిపి కార్యాలయంలో ఏసీపీ చక్రపాణి,ఉప్పల్ సీఐ ఎన్.ఎలక్షన్ రెడ్డి,ఉప్పల్ డి.ఐ. రామలింగారెడ్డిలతో కలిసి గురువారం ఆవిష్కరించారు. ఈ పోస్టర్ ముఖ్య ఉద్దేశం ప్రజలు నేరుగా తమ ఫిర్యాదులు,ఎఫ్ఐఆర్ లు,ట్రాఫిక్ ఈ చలాన్,పాస్ పోర్ట్ వెరిఫికేషన్,ఇతర అంశాలను స్కానర్ ద్వారా తెలుసుకోవచ్చని ఏసీపీ చక్రపాణి అన్నారు.ఈ పోస్టర్ అన్ని పోలీస్ స్టేషన్ ఆవరణలో అందుబాటులో ఉంటాయని ప్రజల ఫీడ్ బ్యాక్ కూడా స్కానర్ ద్వారా తెలుపవచ్చును.ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఏసిపి కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ.మధు పాల్గొన్నారు.

## త్వరలో కాంగ్రెస్ కార్యకర్తలకు పదవులు..

**రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు.**



**మంథని,జనవరి09(సూర్యరేఖ)** పార్టీ కోసం పనిచేసిన నాయకులకు,కార్యకర్తలకు త్వరలో పదవులు ఇవ్వాలని పీఏసీలో నిర్ణయించిన్నట్లు రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.ఈ మేరకు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వివిధ స్థాయిల్లో పనిచేస్తున్న నాయకులకు వీలైనంత త్వరలో పదవులు రానున్నట్లు తెలిపారు.పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తను అధిష్ఠానం గుర్తిస్తుందన్నారు.

## కారుపై శునకాలు..





**మంథని,జనవరి09(సూర్యరేఖ)** పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ లక్ష్మినారాయణ స్వామి దేవాలయ సమీపంలో రెండు కుక్కలు ధర్జాగా కారుపైకి ఎక్కిన దృశ్యాన్ని పలువురు ఆసక్తిగా చూస్తూ తమ సెల్ ఫోన్లో బంధించుకున్నారు.కారు ఎక్కే ధైర్యం సామాన్యులకు లేకపోయినా కుక్కలకు మాత్రం ఉందని ప్రతి కుక్కకు ఓ రోజు వస్తుందని చర్చించుకోవడం కొసమెరుపు.ఈ దృశ్యాన్ని సూర్యరేఖ ప్రతినిధి తన కెమెరాతో క్లిక్ మనిపించాడు.

# సీసీ రోడ్డు పనులను పరిశీలించిన రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ రఫిక్




**ఉప్పల్,జనవరి 09( సూర్యరేఖ)** రామంతపూర్ డివిజన్ గాంధీనగర్ లో సీసీ రోడ్డు పనులను గురువారం రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ రఫిక్, మున్సిపల్ అధికారులు,కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా మహమ్మద్ రఫీక్ మాట్లాడుతూ...రామంతపూర్ డివిజన్ లో ఉన్న అన్ని కాలనీలో రోడ్లు,డ్రైనేజీ, మంచినీటి సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల్ల పరమేశ్వర్ రెడ్డిల దృష్టికి తీసుకువెళ్లి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.డివిజన్ పరిధిలో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.త్వరలోనే నిధులు విడుదల అవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో గాంధీనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు మొగిలి లింగం, ఉపాధ్యక్షులు రమేష్, గాంధీనగర్ ప్రధాన కార్యదర్శి లగుసాని శ్రీనివాస్ గౌడ్,నరసింహ,యూసుఫ్ భాయ్,ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# చర్లపల్లి డివిజన్ లో ఘనంగా క్రిస్మస్, నూతన సంవత్సర సెలబ్రేషన్ - 2025




**ఉప్పల్,జనవరి 09(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ సెలబ్రేషన్ చర్లపల్లి పాస్టర్స్ ఫెలోషిప్ (సి.పి.ఎఫ్) అధ్యక్షులు పాస్టర్ రెవ.బి.వి.పాల్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుక నిర్వహించారు.ఈ వేడుకలకు ఉప్పల్ నియోజక వర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఆధ్యాత్మికమైన వాక్యోపదేశాన్ని రెవ.డాక్టర్. మాదాస్ ఫిలిం పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజక వర్గ క్రిస్టయన్ సంఘాల కోఆర్డినేటర్ సద్గునరావు,మహేష్ గౌడ్, పాస్టర్లు రెవ. జాన్ మాణిక్యాలరావు,జీ సామెల్ విద్యాసాగర్ స్టీవెన్ జైపాల్, నాగేశ్వరరావు,శేఖర్, కిషోర్,సాధు సుందర్ సింగ్, డానియల్, సామెల్,సాల్మన్ రాజ్,రాజు, పాస్టరమ్మలు, క్రైస్తవ నాయకులు, విశ్వాసులు,డివిజన్ నాయకులు అనిల్, లోక్నాథ్ పాల్గొన్నారు.

# వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన లయోల అకాడమి విద్యార్థులు






**రాజేంద్రనగర్,జనవరి 09** అల్వాల్ లోని లయోల అకాడమి విద్యార్థులు గురువారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సందర్శించారు. ఎం.ఎస్సీ బయోటెక్నాలజీ చదువుతున్న సుమారు 35 మంది విద్యార్థులు అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సి.హెచ్.శిరీష,అసిస్టెంట్ ప్రొఫెసర్లు గురుదేవి,డాక్టర్ కె. పద్మలత ఆధ్వర్యంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని ఇన్ స్టిట్యూట్ ఆఫ్ బయోటెక్నాలజీ,సెంట్రల్ ఇన్ స్ట్రూమెంటేషన్ సెల్, హార్టికల్చర్ గార్డెన్, పరిపాలన భవనంలోని అగ్రి ఇన్ఫో హబ్ ను వారు సందర్శించారు. అంతకుముందు వారు రాజేంద్రనగర్ లోని జాతీయ వరి పరిశోధనా సంస్థ,అలాగే భారతీయ నూనె గింజల పరిశోధన కేంద్రం ను కూడా వారు సందర్శించారు.పలు అంశాల్లో అవగాహన పెంచుకునేందుకు వారు ఈ క్షేత్ర పర్యటన నిర్వహించారు. విద్యార్థులకు ఉన్న పలు అనుమానాలను శాస్త్రవేత్తలను నివృత్తి చేశారు. ప్రయోగశాలలో పలు ఎక్విప్మెంట్ల వినియోగంపై వారికి అవగాహన కల్పించారు.

# ఎండు గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్..

## 2.520 కిలోల ఎండు గంజాయి స్వాధీనం..



**ఉప్పల్,జనవరి 09 (సూర్యరేఖ)** ఎండు గంజాయి విక్రయిస్తున్నారని పక్క సమాచారంతో మల్లాపూర్ లో ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి 2.520 కిలోల ఎండు గంజాయిని ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఉప్పల్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ బి.ఓంకార్ కథనం ప్రకారం..బీహార్ కు చెందిన మల్లాపూర్ ఎస్వీ నగర్ లో నివసిస్తున్న మదన్ రామ్ ను అదుపులోకి తీసుకుని అతని వద్ద ఉన్న 2.520 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేశారు. అతను బీహార్ రాష్ట్రం నుంచి గంజాయి తక్కువ ధరకు కొనుగోలు చేసి ఇక్కడికి తీసుకొచ్చి ఎక్కువ డబ్బుకు అమ్ముతున్నట్లు విచారణలో తేలిందని తెలిపారు.మల్కాజ్గిరి డిపి ఈవో పర్యవేక్షణలో నిందితునిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ పి.నరేష్ రెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా ఆర్టిఏ మెంబెర్ గా మంథని సురేష్..

**హర్షం వ్యక్తం చేసిన నాయి బ్రాహ్మణులు.**



**ముత్తారం/పెద్దపల్లి(సూర్యరేఖ)** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణానికి చెందిన నాయి బ్రాహ్మణ ముద్దుబిడ్డ మంథని సురేష్ పెద్దపల్లి జిల్లా ఆర్టిఏ మెంబర్ గా నియమితులైన సందర్భంగా ముత్తారం మండల నాయి బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. మంథనిలో కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా విద్యార్థి దశ నుండి మంత్రి శ్రీధర్ బాబు అనుచరుడిగా నాయి బ్రాహ్మణ కులవృత్తి చేసుకుంటూ రాజకీయాల్లో రాణిస్తున్న మంథని సురేష్ పనితనాన్ని గుర్తించి పెద్దపల్లి జిల్లా రీజినల్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ సభ్యునిగా నియమించడం పట్ల ముత్తారం మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘ అధ్యక్ష కార్యదర్శులు శ్రీమర్తి సంపత్,గౌరవ అధ్యక్షులు నాగవల్లి రాజయ్య,మౌనూరి రవి, కొలిపాక కుమార్,మందల ధర్మయ్య,మంథని లింగమూర్తి,మంథని సతీష్,నాగవెల్లి శివ శంకర్,శ్రీనివాస్,శ్రీమర్తి శ్రీనివాస్,మిడిదొడ్డి వెంకటేష్,వీరస్వామి,శ్రీనాథ్,ప్రవీణ్,హరి లు హర్షం వ్యక్తం చేశారు.నాయి బ్రాహ్మణ బిడ్డకు పదవిని అందించిన మంత్రి శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## నిబంధనలు పాటిద్దాం - ప్రమాదాలు నివారిద్దాం..

**ఉప్పల్ ప్రాంతీయ రవాణా కార్యాలయంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు..**
**రూల్స్ పాటిస్తే ప్రమాదాలు జరగవు..**
**వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న రవాణాశాఖ అధికారులు..**




**ఉప్పల్,జనవరి 09(సూర్యరేఖ)** ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం - రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం అనే నినాదంతో ఉప్పల్ రవాణాశాఖ ఆధ్వర్యంలో అధికారులు గురువారం జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా వాహన దారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ...రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను అరికట్టవచ్చని సూచించారు. ద్విచక్రవాహనంపై ప్రయాణం చేసే ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్ ధరించాలని,ఈ విషయంలో నెల రోజుల్లో ప్రజల్లో అవగాహన పెంచాలని లక్ష్యంగా ముందుకు వెలుతున్నామని అన్నారు.రోడ్డు భద్రత అనేది అందరి బాధ్యత అని,అందరం పాటించినప్పుడే సమస్యలు రాకుండా,ప్రమాదాలకు అవకాశం ఉండదన్నారు.ఈ కార్యక్ర మంలో ఎంవీఐ ఉమ,శ్రీనివాస్,కానిస్టేబుళ్లు పరశురాం,రాజ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## చిలుకా నగర్ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా వి.బి.నర్సింహా ఎన్నిక..



**ఉప్పల్,జనవరి 09(సూర్యరేఖ)** చిలుకానగర్ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఛైర్మన్ గా స్వర్ణలత రూపస్,వైస్ ఛైర్మన్ గా పల్లాటి ఇసాక్,అధ్యక్షుడిగా వీ.బీ.నర్సింహ్మా,ఉపాధ్యక్షులుగా మారపాక సాయిలు,గండికోట గణేష్, వీ.ఆర్.నవీన్, ప్రధాన కార్యదర్శిగా పౌల్ నర్సయ్య, సంయుక్త కార్యదర్శులుగా సంపత్ ఇవీ కుమార్, రాజు, సుందర్రాజు,కోశాధికారిగా పల్లాటి దేవిడ్ తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన విబి నర్సింహ మాట్లాడుతూ తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నా అసోసియేషన్ సభ్యులకు ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. క్రిష్టియన్ల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. అసోసియేషన్ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు పూర్తిగా అందించి అసోసియేషన్ పురోభివృద్ధి సాధించేందుకు అవసరమైన కార్యక్రమాలు చేపడతానన్నారు.

# సామాన్య ప్రజల సొంత అవసరాలకు ఉచితంగా ఇసుక సంఘరా







**పెద్దపెల్లి జిల్లా రిజిస్టర్ ట్రాక్టర్లలో మాత్రమే సరఫరా చేయాలి..**
**జిల్లాలోని 6 ఇసుక రీచ్ ల నుంచి ఉచితంగా ఇసుక తీసుకోవచ్చు..**
**ఉదయం 8 నుంచి సాయంత్రం 5 వరకు మాత్రమే ఇసుక తీసుకోవాలి..**
**నిర్దేశిత ధర కంటే అధికంగా ఇసుక విక్రయిస్తే ట్రాక్టర్ సీజ్..**
**పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**పెద్దపల్లి,జనవరి09(సూర్యరేఖ)**సామాన్య ప్రజలు తమ సొంత అవసరాలకు జిల్లాలోని 6 రీచ్ ల నుంచి ఉచితంగా ఇసుక తీసుకొని వెళ్లవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా స్థాయి సాండ్ కమిటి సమావేశం నిర్వహించి నూతన ఇసుక పాలసీ ఆమోదించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. సంక్రాంతి తరువాత జనవరి 16 నుంచి జిల్లాలో సామాన్య ప్రజలు తమ సొంత అవసరాలకు జిల్లాలోని 6 రీచ్ ల నుంచి ఉచితంగా ఇసుక తీసుకోవచ్చని అన్నారు. పెద్దపల్లి జిల్లా పరిధిలో వినియోగించుకునేందుకు జిల్లా ప్రజలు సుల్తానాబాద్‌లోని నీరుకుల్ల,గట్టెపల్లి, ముత్తారం లోని ముత్తారం,అడవి శ్రీ రాంపూర్,మంథనిలోని విలోచవరం, అంతర్గాంలోని గోలివాడ ఇసుక రీచ్ లలో ఎక్కడి నుంచైనా ట్రాక్టర్లలో ఇసుక తీసుకోవచ్చని అన్నారు. ఇసుక రీచ్ ల నుంచి ఉచితంగా తీసుకునే ఇసుక సొంత అవసరాలకు మాత్రమే వాడాలని, ఈ ఇసుకను మన జిల్లా పరిధిలో మాత్రమే వాడాలని, ఎక్కడా ఇసుక డంప్‌లు సృష్టించడానికి వీలు లేదని, ఇసుక డంప్ చేసి ఇతర ప్రాంతాలకు తరలించాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ఇసుక తరలించాలని, సాయంత్రం 5 తరువాత ఇసుక తరలిస్తే సంబంధిత వాహనాలను సీజ్ చేసి మొదటి సారి 25 వేల జరిమానా రెండవ సారి డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇసుక తరలింపు కోసం వినియోగించే ట్రాక్టర్ ఓవర్ లోడ్ కావడానికి వీలు లేదని, డ్రైవర్ కు తప్పనిసరిగా లైసెన్సు ఉండాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడానికి వీలు లేదని, వాహనానికి తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లు అన్ని వైపులా అంటించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని 6 ఇసుక రీచ్ లకు సంబంధిత తహసిల్దార్లు ప్రత్యేకంగా సిబ్బందిని కేటాయించి,ప్రతి రోజు తరలించే ఇసుక వాహన వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని అన్నారు.ప్రతి వారం ఇసుక తరలింపు వివరాలను కలెక్టర్ కు సంబంధిత తహసిల్దార్లు నివేదిక అందించాలని వెల్లడించారు. జిల్లాలోని ఇసుక రీచ్ ల నుంచి తీసుకునే ఇసుక ప్రజలకు జిల్లా యంత్రాంగం నిర్ణయించిన ధర మించకుండా విక్రయించాలని అన్నారు. ట్రాక్టర్ ఇసుక పెద్దపల్లి పట్టణ ప్రాంతంలో రూ.1400, సుల్తానాబాద్‌లో రూ.1000, జూలపల్లిలో రూ.1700, ఓదెలలో రూ.1150, శ్రీరాంపూర్ లో రూ. 1100, పాలకుర్తిలో రూ.2500, అంతర్గాంలో రూ. 1000, రూ. రామగుండంలో రూ.2600, మంథనిలో రూ.1500, ధర్మారంలో రూ.2300,కమాన్ పూర్ రూ.2200, రామగిరిలో రూ.2200 మాత్రమే విక్రయించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా ట్రాక్టర్ ఇసుక నిర్ణీత ధర కంటే అధికంగా విక్రయిస్తే 08728 223318, 08728 223310 ఫోన్ నెంబర్ల ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5గంటల లోపు ఫిర్యాదు నమోదు చేస్తే సంబంధిత ట్రాక్టర్ల సీజ్ చేయడం జరుగుతుందని, మొదటి సారి 25 వేలు, రెండవ సారి రూ.50 వేలు జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు.జిల్లాలో ఎంపిక చేసిన 6 ఇసుక రీచ్ ల నుంచి పెద్దపెల్లి జిల్లా రిజిస్టర్ ట్రాక్టర్లు మాత్రమే ఇసుక తీసుకొని వెళ్లాలని, లారీలు, టిప్పర్లు వంటి పెద్ద వాహనాలు, ఇతర జిల్లాల ట్రాక్టర్లు వినియోగించేందుకు వీలు లేదని అన్నారు.

# కొల్చారం మండలం బిజెపి పార్టీ అధ్యక్షులుగా పంతులు హరీష్







## పార్టీ కోసం పోరాడుతా హరీష్.

**కొల్చారం,జనవరి09(సూర్యరేఖ)**దకొల్చారం మండల పరిధిలోని చిన్న ఘనాపూర్ గ్రామానికి చెందిన పంతులు హరీష్ మెదక్ జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో కొల్చారం మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా గురువారం బాధ్యతలు చేపట్టారు.ఇప్పటివరకు పాతూరి దయాకర్ గౌడ్ అధ్యక్షులుగా గత ఆరు సంవత్సరాలుగా కొనసాగుతున్నారు.ఇటీవల జరిగిన అభిప్రాయ సేకరణలో 95 శాతం పంతులు హరీష్ వైపు మొగ్గ చూపడంతో ఇక అధికార ప్రకటన లాంచర్లమైపోయింది.హరీష్ నేపథ్యం సరస్వతీ శిశు మందిర్ నుండి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ అఖిల భారత విద్యార్థి పరిషత్,భారతీయ జనతా పార్టీ యువత విభాగం మండల అధ్యక్షులుగా పనిచేసిన అనుభవం ఉంది.అందర్నీ కలుపుకుపోయే స్వభావం, యువతను ఆకర్షించే విధంగా మాట్లాడడం,అన్ని అతని వైపే ముగ్గు చూపడంతో పార్టీ సీనియర్ నాయకులు సైతం హరీష్ కు మండల బాధ్యతలను అప్పజెప్పాలని సూచించడంతో మండల పార్టీ అధ్యక్షులుగా హరీష్ దక్కింది.ఈ సందర్భంగా హరీష్ " సూర్యరేఖ" ప్రతినిధితో మాట్లాడుతూ...తనకు అవకాశం జిల్లా అధ్యక్షులకు, పార్టీ పెద్దలకు కార్యకర్తలకు అనంతరం వారికి అందుబాటులో ఉండి,ఎదుగుదలకు పని చేస్తానని తెలిపారు. స్థానిక ఎన్నికలలో మెజార్టీ సాధించి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు.నాపై నమ్మకంతో మండల అధ్యక్ష పదవి ఇచ్చిన పార్టీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని,అలాగే బిజెపి కార్యకర్తలు ఏ లోటు వచ్చిన తక్షణమే స్పందించి పార్టీ పెద్దలతో మాట్లాడి సమస్యలు పరిష్కరించే దిశగా పార్టీకోసం పనిచేస్తానని హరీష్ తెలిపారు.

# కోహెడ గ్రామ రైతు కోట్ల బాబుగౌడ్ అనారోగ్యంతో మృతి



**ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత..**
**టెస్కాబ్ వైస్ చైర్మన్ డిసిసిబి చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య**

**తుర్కయంజాల్,జనవరి 09(సూర్యరేఖ)**మున్సిపాలిటీ పరిధిలోని కోహెడ గ్రామ రైతు కోట్ల బాబుగౌడ్ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ చికిత్స పొందుతూ దురదృష్టవశత్తు మంగళవారం మరణించాడు.ఈ విషయం తెలుసుకున్న టెస్కాబ్ వైస్ చైర్మన్,డీసీసీబీ చైర్మన్,కొత్తకుర్మ సత్తయ్య, గురువారం ఆ కుటుంబాని పరమర్శించారు.సంఘం తరపున పాలకవర్గంతో కలిసి రూ.25 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.కొత్త కుర్మా సత్తయ్య మాట్లాడుతూ. తుర్కయంజాల్ రైతు సేవ సహకార సంఘంలో కోట్ల బాబుగౌడ్ సభ్యుడిగా పని చేశారు. రైతుల సంక్షేమం కోసం మా సంఘం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం వైస్ చైర్మన్ కొత్త రాంరెడ్డి,డైరెక్టర్లు వంగేటి లక్ష్మారెడ్డి, సీలం లక్ష్మమ్మ ,సామ సంజీవరెడ్డి,జక్కా కృష్ణారెడ్డి, చేపల యాదిగిరి,సంఘం సెక్రటరీ వై.రాందాస్, సిబ్బంది,స్థానిక రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## హేమానగర్ లో ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు





**ఉప్పల్,జనవరి 09(సూర్యరేఖ)** న్యూహేమానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ ఆవరణలో టైలరింగ్ టీచర్ వరలక్ష్మి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గురువారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా పోటాపోటీగా ముగ్గులు వేశారు.సంస్కృతిని చాటి చెప్పేలా వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి.న్యాయ నిర్ణేతగా ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షురాలు, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మన్నే రేవతి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలందరికీ అభినందనలు తెలిపారు.పోటీలలో ప్రతిభ కనబరిచిన మహిళలకు తగిన ప్రోత్సహించిన వరలక్ష్మికి అభినందనలు తెలిపారు.ఈ ముగ్గుల పోటీల్లో సుమారు 30 మంది మహిళలు పాల్గొన్నారు.

## 40 రోజుల క్రితం అదృశ్యమైన మహిళ దారుణ హత్య..



**శంషాబాద్,జనవరి 09** గత నలభై రోజుల క్రితం అదృశ్యమైన ఓ మహిళ దారుణ హత్యకు గురైన సంఘటన శంషాబాద్ లో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి.శంషాబాద్ మండలం రామంజపూర్ తండాకు చెందిన మూడవత్ డోలి (38) గత 40 రోజుల క్రితం అదృశ్యమైంది.తన భార్య మూడవత్ డోలి కనిపించడం లేదని భర్త ఆనంతి పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.దర్యాప్తులో భాగంగా పోలీసులు గురువారం మృతురాలి కొడుకుని విచారించగా మా అమ్మ ముడావత్ డోలి గత 30 రోజుల క్రితమే సాతంరాయ్ గ్రామంలోని మా నాయనమ్మ తులసి దగ్గరికి వెళ్లిందన్నారు. వెళ్లిన రోజే కల్లు కాంపౌండ్ లో ఇద్దరూ కల్లు తాగి పరస్పరం గొడవకు దిగారని తెలిపారు.అనంతరం అత్త తులసి తన కోడలు మూడవత్ డోలిని (38) కొట్టి చంపినట్లు తెలిసిందన్నారు.మృతురాలి అత్త తులసిని అదుపులోకి తీసుకొని మృతదేహం ఎక్కడ దాచిపెట్టారని విచారించగా సాతంరాయ్ గ్రామం వద్ద తాను పనిచేస్తున్న పొలంలో పాతిపెట్టినట్లు తెలిపింది.దీనిలో భాగంగానే మృతదేహం కోసం జెసిబితో తవ్వకాలు జరపగా తవ్వకాల్లో మృతురాలు ముడావత్ డోలి మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో లభ్యమైనదన్నారు.

## లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన కార్పొరేటర్లు..



**ఉప్పల్,జనవరి 09(సూర్యరేఖ)** ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం గురువారం ఉప్పల్ తహసిల్దార్ వాణిరెడ్డి అధ్యక్షతన జరిగింది.కార్పొరేటర్లు శాంతిసాయి జనశేఖర్, బనాల గీత ప్రవీణ్ లు నాచారం చిలుకానగర్ డివిజన్ ల లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కిష్టాపూర్ లో స్మారక క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం..



**కొల్చారం,జనవరి 09(సూర్యరేఖ)** కొల్చారం మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన పసుల ప్రసాద్,అకేం నవీన్ కుమార్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ గురువారం కిష్టాపూర్ గ్రామంలో స్పాన్సర్ అరికెల సుధాకర్ ఆధ్వర్యంలో కిష్టాపూర్ గ్రామంలో ప్రారంభమైంది. 13 టీములకు, చిన్నగనాపూర్,పొడిచన్ పల్లి తెలపడగా పొడిచన్ పల్లి జట్టు గెలుపొందింది.తర్వాత మెదక్ కిష్టాపూర్ జట్లు బరిలోకి దిగదా,కిష్టాపూర్ గ్రామానికి జట్టు గెలుపొందింది.స్పాన్సర్ అరికెల సుధాకర్ మాట్లాడుతూ...13 జట్లకు,తొలి రోజు నాలుగు టీంలు తలపడ్డాయని ఆయన అన్నారు.

# గురుకుల ప్రవేశ పరిక్షకు దరఖాస్తుల అహ్వానం

**ప్రిన్సిపాల్ సత్యకుమారి.**

**కొల్చారం,జనవరి 09 (సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేత నిర్వహింపబడుతున్న సాంఘిక సంక్షేమ,గిరిజన సంక్షేమ,మహా జ్యోతిరావు పూలే వెనుబడిన తరగతుల సంక్షేమ, సాధారణ గురుకుల పాఠశాలల్లో 2025 – 26 సంవత్సరానికి వివిధ తరగతులలో ప్రవేశించడానికే ప్రవేశానికి ఉద్దేశించిన ప్రవేశ పరీక్ష టిజిసెట్–2025 కు ఆన్లైన్ దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు మెదక్ జిల్లా కొల్చారం జోన్ –3. సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం/ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి వి.సత్యకుమారి తెలిపారు. 2024–25 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 4,5,6,7వ, కోసం,6వ నుంచి 9వ తరగతి బ్యాక్గ ఖాళీలలో మిగిలిన సీట్లలో) ప్రవేశానికి దరఖాస్తులు. ఆహ్వానించబడ్డాయి.ప్రత్యేక పాఠశాలల్లో కో తరగతి, అంటే సైనిక్ స్కూల్ రుక్మాపూర్,ఫైన్ ఆర్ట్స్ స్కూల్, మల్కాజ్ గిరి (సిఓఈ లతో,960708 ఈసీఈఎస్,టీ ఈఎస్ డబ్ల్యూఆర్ఎస్ /ఐసి సిఎల్ ఓఎఫ్ఓఆర్ఓ ఎస్ (కో ఎడ్యుకేషన్) టీజీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్/ఐ సి గాలి బొడ్డి (ఈ) కో తరగతిలో అంటే టీఈఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్/జెసి 2220 (బి).20000 టిఈటి డబ్ల్యూ ఆర్ ఎస్/జెసి ఓఆర్(జి) మొత్తము 643 రెసిడెన్సియల్ పాఠశాలల కొరకు యస్,సి, యస్.టి, బి.సి.ఆర్థికంగా వెనుకబడిన (ఇ.డబ్ల్యు.యస్) విద్యార్థినీ, విద్యార్యలు ఈ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడాకి అర్హులు అని తెలిపారు.తల్లిదండ్రుల వార్షికాదాయం పట్టణాలలో రెండు లక్షలు గ్రామీణ ప్రాంతాలలో లక్షాయాభై వేల రూపాలయల లోపు ఉండాలని తెలిపారు.ఆసక్తి,అర్హత కలిగిన విద్యార్థులు అంతర్జాలంలో క్రింది వెబ్ సైట్ ల ద్వారా రూ.100/– మాత్రమే చెల్లించి అంతర్జాలం ద్వారా పేరు నమోదు చేసుకోవచ్చని తెలిపారు.ప్రవేశపరీక్షలో కనబర్చిన ప్రతిభ విద్యార్థులు ఎంపిక చేసుకున్న పాఠశాలల ప్రాధాన్యత



ప్రకారం ప్రవేశాలు కల్పించాబడుతాయని తెలిపారు.ఎంపిక అయి విద్యార్థులకు ఆంగ్లమాధ్యమంలో విద్యాబోధనతో పాటు ఉచితభోధన వసతి సదుపాయాలు కల్పించబడతాయి.ఈ ప్రవేశ పరీక్షకు సంబంధించిన పూర్తి సమాచారం,ప్రాస్పెక్టర్ల కొరకు పైవెబ్ సైట్లను సంప్రదించవచ్చని తెలిపారు. దరఖాస్తులు సమర్పించుకోరటానికి ఫిబ్రవరి 1వ తేదీ, పరీక్ష ఫిబ్రవరి 23వ తేదీన ఉంటుందని ప్రిన్సిపాల్ వి. సత్యకుమారి తెలిపారు.

# కోతులు బాబోయ్ కోతులు..





**కొల్చారం,జనవరి 09(సూర్యరేఖ)**దకోతులు గుంపులుగా పగలు రాత్రి తేడా లేకుండా ఇళ్లల్లోకి చొరబడుతున్నాయి. చేతికి అందినవి ఎత్తుకుపోతున్నాయి తెల్లవారితే చాలు పిల్లలు నిత్యవసర వస్తువులకు గ్రామంలోని పాల కేంద్రాలకుదుకాణాలకు వెళ్లాలంటే భయం,రాత్రి అయితే ఇంటి పైకప్పులు తొలగిస్తున్నాయి.నిద్ర కరువు అవుతుంది. ఇప్పటివరకు కోతుల బాధితుల్లో గృహిణులు, చిన్నపిల్లలు, వాటి దాడుల్లో గాయపడుతున్నారు. పొద్దున లేస్తే మా పని కోతుల కాపలా అవుతుంది.పిల్లలు స్కూల్ వెళ్లేంతవరకు కర్ర పట్టుకొని కోతుల కాపలా కాయాల్సి వస్తుంది. జనవాసాల్లో కోతులు తిరగడం వల్ల వాటి చేష్టలను నియంత్రించడం మా వల్ల కావడం లేదు.ఈ కోతులు నియంత్రణపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని వస్తున్న ప్రజలు కోరుతున్నారు.

# ఆధునిక సాగు పద్దతులతో మంచి ఉత్పత్తి





**విఘ్నేశ్వర డ్రోన్స్ సేల్స్,సర్వీసెస్ ఆధ్వర్యంలో 4 వాహనాలను ప్రారంభించిన**
**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**పెద్దపల్లి,జనవరి09(సూర్యరేఖ)** ఆధునిక సాగు పద్దతులతో మంచి ఉత్పత్తి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో విఘ్నేశ్వర డ్రోన్స్ సేల్స్, సర్వీసెస్ ఆధ్వర్యంలో 4 డ్రోన్ వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ. ఆధునిక పద్ధతులలో వ్యవసాయం చేయడం ద్వారా రైతులకు మరింత లాభం లబ్ధి చేకూరుతుందని తెలిపారు.వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా నాట్లు వేయటం,పురుగుల మందు, గడ్డి మందు స్ప్రే చేయడం, ఎరువుల వినియోగం వంటి వాటికి డ్రోన్ సేవలను విని యోగించవచ్చని అన్నారు. ఈ సేవలు అవసరమైన రైతులు బంధంపల్లిలోని శ్రీ విఘ్నేశ్వర డ్రోన్స్ సేల్స్ సర్వీసెస్ ను సంప్రదించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆది రెడ్డి,విగ్నేశ్వర డ్రోన్ నిర్వాహకులు రమేష్, సంపత్,మహేందర్,అఖిల్,రాజు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## చిన్నప్పటి నుంచే క్రీడలపై దృష్టి పెట్టాలి..

**క్రీడలు మానసిక ఉల్లాసాన్ని,శారీరక సామర్థ్యాన్ని పెంపొందిస్తాయి..**
**ఉప్పర్‌పల్లిలో పికల్ బాల్ కోర్టు ప్రారంభోత్సవంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్..**



**రాజేంద్రనగర్,జనవరి09** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని,శారీరక సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు.క్రీడలు ఆడటం వల్ల నూతన ఉత్సహాన్ని పెంపొందించుకోవచ్చని హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరించారు.గురువారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఉప్పర్‌పల్లిలో గల రాపిడాసెజ్ బ్యాడ్మింటన్ అండ్ ఫిట్నెస్ అకాడమీని ఆయన సందర్శించారు.అనంతరం పికల్ బాల్ కోర్టును ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ...ఈ పికల్ బాల్ ఆట మెల్లిగా ప్రాచుర్యం పొందుతుందని అన్నారు.చిన్నప్పటి నుంచి విద్యార్థులు ఈ క్రీడపై ఆసక్తిని పెంపొందించుకొని ఆడాలని అన్నారు.క్రీడలు మానసిక ఉల్లాసాన్ని,శారీరక సామర్థ్యాన్ని మరింత పెంపొందిస్తాయని వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఐపీఎస్ అధికారి బాబురావు,బొక్క బాల్ రెడ్డి,విశ్వేశ్వరరావు,ప్రకాష్,శ్రీనాథ్,సరికొండ రాజు,కిషోర్,ప్రసాద్, యాక్సిఓమ్ కంపెనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుప్రభాత్ రావు




**రామయంపేట,జనవరి09(సూర్యరేఖ)** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని కటికే శంకర్ అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేసుకుని ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా ఎమ్మెల్యే రోహిత్ రావు సహకారంతో రూ.54 వేలు మంజూరయ్యాయి. కాంగ్రెస్ పార్టీ నాయకులు పిసిసి సభ్యులు చౌదరి సుప్రభాతారావు బాధితుడికి సీఎం రిలీఫ్ పండు చెక్కును గురువారం అందజేశారు.అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేసుకున్న కటికే శంకర్ బాధితుడు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుకు దరఖాస్తు చేసుకోగా రూ.54 వేలు మంజూరు అయ్యాయని పిసిసి సభ్యులు చౌదరి సుప్రభాత్ రావు తెలిపారు.ఈ మంజూరు అయిన చెక్కును కాంగ్రెస్ పార్టీ పీసీసీ సభ్యులు చౌదరి సుప్రభాత్రావు బాధితునికి అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లాడి వెంకట్,రేవెల్లి వినయ్ సాగర్,తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో ముక్కోటి ఏకాదశికి ఏర్పాట్లు...



**శివంపేట,జనవరి09 (సూర్య రేఖ)** శివంపేట మండలం సికింద్లపూర్ స్వయంభు వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలకు ఆలయాన్ని సిద్ధం చేశారు.ముక్కోటి ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని శుక్రవారం ఉదయం దర్శనం కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్టు ఆలయ నిర్వాహకులు తెలిపారు.ఉదయం 5 గంటలకు స్వామివారికి అభిషేకం,అర్చన నిర్వహించి ఉత్తర ద్వారం గుండా భక్తులకు దర్శనం కల్పిస్తామని తెలియజేశారు.


## రాజేంద్రనగర్ సూపరిండెంట్ ఇంజనీర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన యూనియన్ సభ్యులు



**రాజేంద్రనగర్,జనవరి09** నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని రాజేంద్రనగర్ సూపరిండెంట్ ఇంజనీర్ ను రాజేంద్రనగర్ ఇతెహాద్ యూనియన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు.అనంతరం పూల బొకేను అందించి 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# ఆర్పిఎల్ లో బిఎంఆర్,సిఆర్ ఆర్,ఎస్ ఈకేల విజయం







**రామయంపేట,జనవరి09(సూర్యరేఖ)** రామయంపేట పట్టణంలో జరుగుతున్న ప్రీమియర్ లీగ్ మ్యాచ్ లలో బిఎంఆర్,సిఆర్ఆర్,ఎస్ఈకె టీములు విజయం సాధించి ప్రతిభను చాటాయి. రామాయంపేట కళాశాల మైదానంలో గురువారం జరిగిన మొదటి మ్యాచ్ లో బిఎంఆర్,జెటిటీంలు పోటీ పడగా బిఎంఆర్ 9 పరుగుల తేడాతో విజయం సాధించింది.రెండవ మ్యాచ్లో పిఎన్ఆర్,సిఆర్ఆర్ టీమ్ లు పోటీపడిగా సిఆర్ఆర్ ఎనిమిది వికెట్ల తేడాతో గెలుపొందింది.మూడవ మ్యాచ్ లో ఎస్ఈ కే,సిఆర్ఆర్ పోటీ పడగా ఏసీకే 28 పరుగుల భారీ విజయం సాధించింది.మొదటి మ్యాచ్ కు టీయూడబ్ల్యూజే( ఐజేయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.జి శ్రీనివాస్ శర్మ చేతుల మీదుగా మెన్ ఆఫ్ ది మ్యాచ్ అందించగా,రెండవ మ్యాచ్ కు టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాతారావు, మూడవ మ్యాచ్ కు ఆర్గనైజర్ వెన్నెల కిరణ్ చేతుల మీదుగా మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా సంయుక్త కార్యదర్శి మర్కు నగేష్, రామాయంపేట ప్రెస్ క్లబ్ జేఏసి అధ్యక్షుడు బసన్నపల్లి మల్లేశం,ముదిరాజు మహాసభ జిల్లా అధ్యక్షులు పుట్టి రాజు,మున్సిపల్ కౌన్సిలర్ లు దేమే యాదగిరి,సుందర్ సింగ్,పార్టీ నాయకులు అల్లాడి వెంకటి,చింతల స్వామి, పోచమ్మల అశ్విని శ్రీనివాస్,డాక్టర్. సతీష్ , నిర్వాహకులు మల్లేష్ బసన్నపల్లి,ఉమా మహేష్, సతీష్,వెన్నెల కిరణ్,ఆర్కే మల్లేశం,సుభాష్ రాథోడ్, తో పాటు పలువురు పాల్గొన్నారు.

# పేదలకు వైద్యాన్ని మరింత చేరువ చేసేందుకు చొరవ









**ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగించుకోవాలి..**
**శంషాబాద్ లో డయాలసిస్ సెంటర్ ప్రారంభం**
**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్**

**రాజేంద్రనగర్,జనవరి09** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రజలకు మరింత మెరుగైన వైద్యం అందేలా చొరవ చూపుతున్నానని నియోజకవర్గం శాసనసభ్యులు టి. ప్రకాష్ గౌడ్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ఆధ్వర్యంలో శంషాబాద్ మున్సిపాలిటీలో రూ.80 లక్షల వ్యయంతో నిర్మించబడిన ఉచిత డయాలసిస్ సెంటర్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ...పేద ప్రజలకు వైద్యం చేరువ చేయాలనే సంకల్పంతో రాజీవ్ ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ఆధ్వర్యంలో ఉచిత డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు.ప్రజలకు వైద్యసదుపాయాన్ని చేరువ చేసే ఉద్దేశ్యంతో ప్రభుత్వం పని చేస్తుందని వివరించారు. ఆరోగ్య కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగించుకోవాలని సూచించారు. పేదవారికి వైద్య ఖర్చులు లేకుండా చేయాలనే ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి వైద్యరంగానికి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్‌లో చేసుకునే వెసులుబాటు కలిగిందన్నారు. గతంలో పరీక్షల కోసం ప్రైవేటు ల్యాబ్‌ల్లో వేలల్లో డబ్బులు చెల్లించాల్సిన పరిస్థితి ఉండేదని. ప్రస్తుతం పైసా ఖర్చులేకుండా డయాలసిస్ చేసుకోవచ్చన్నారు.ఇంత గొప్ప సదుపాయాలను పేద ప్రజలకు అందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి,కౌన్సిలర్లు,కో-అప్షన్ మెంబర్లు,ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కోతులు బాబోయ్ కోతులు..

**కొల్చారం,జనవరి 09(సూర్యరేఖ)** కోతులు గుంపులుగా పగలు రాత్రి తేడా లేకుండా ఇళ్లల్లోకి చొరబడుతున్నాయి. చేతికి అందినవి ఎత్తుకుపోతున్నాయి తెల్లవారితే చాలు పిల్లలు నిత్యవసర వస్తువులకు గ్రామంలోని పాల కేంద్రాల కుదుకాణాలకు వెళ్లాలంటే భయం,రాత్రి అయితే ఇంటి పైకప్పులు తొలగిస్తున్నాయి.నిద్ర కరువు అవుతుంది. ఇప్పటి వరకు కోతుల బాధితుల్లో గృహిణులు, చిన్నపిల్లలు, వాటి దాడుల్లో గాయపడుతున్నారు. పొద్దున లేస్తే మా పని కోతుల కాపలా అవుతుంది.పిల్లలు స్కూల్ వెళ్లేంతవరకు కర్ర పట్టుకొని కోతుల



కాపలా కాయాల్సి వస్తుంది. జనవాసాల్లో కోతులు తిరగడం వల్ల వాటి చేష్టలను నియంత్రించడం మా వల్ల



కావడం లేదు.ఈ కోతులు నియంత్రణపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని వస్తున్న ప్రజలు కోరుతున్నారు.


## చైనా మాంజా అమ్మితే కఠిన చర్యలు

**ఎస్పీ సింధు శర్మ**




**కామారెడ్డి,జనవరి09(సూర్య రేఖ)** కామారెడ్డి జిల్లాలో చైనా మాంజా అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధు శర్మ హెచ్చరించారు.జిల్లావ్యాప్తంగా టాస్క్ ఫోర్స్ దాడులు కొనసాగుతున్నాయని ఇప్పటికే 65 బెండల చైనా మాంజా స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేశామని ఆమె తెలిపారు.ఈ దారం ఉపయోగించి గాలిపటాలు ఎగరవేసే క్రమంలో పక్షులు ప్రజలు ప్రమాదానికి గురవుతున్నారని తెలిపారు.చైనా మాంజా అమ్మితే ఏడేళ్ల జైలు శిక్షతో పాటు రూ.10 వేలు జరిమానా పడే అవకాశం ఉందని ఆమె అన్నారు.మాంజల విక్రయంపై 8712686112 నంబర్కు సమాచారం ఇవ్వాలని ఎస్పీ తెలిపారు.కాగా నిజామాబాద్ పట్టణంలో రెండు రోజుల క్రితం పలు షాపులలో దాడులు నిర్వహించి చైనా మాంజా స్వాధీనం చేసుకొని సాదిక్, అక్బర్ అనే వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు.

## రాజేంద్రనగర్‌లో కుప్పకూలిన సెంట్రింగ్ స్లాబ్..8 మంది కార్మికులకు తీవ్ర గాయాలు.!



**గండిపేట్,జనవరి 09** రాజేంద్రనగర్ పరిధిలోని బండ్లగూడ జాగీర్‌లో గురువారం మధ్యాహ్నం ఘోరం జరిగింది. నిర్మాణంలో ఉన్న ఓ భవనం వద్ద సెంట్రింగ్ స్లాబ్ ఒక్కసారిగా కుప్పకూలిపోయింది.స్లాబ్ కింద ఉన్న 8 మంది కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి.ఈ ప్రమాద ఘటనతో స్థానికులు,ఇతర కార్మికులు అప్రమత్తమయ్యారు. సెంట్రింగ్ కింద ఉన్న కార్మికులను బయటకు లాగారు.గాయపడ్డ కార్మికులను చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రికి తరలించారు.క్షతగాత్రుల్లో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.ఈ లోపు పోలీసులు డీఆర్ఎఫ్ బృందాలతో ఘటనాస్థలానికి చేరుకున్నారు. కుప్పకూలిన సెంట్రింగ్‌ను డీఆర్ఎఫ్ బృందాలు పక్కకు తొలగించాయి.బండ్లగూడ జాగీర్ మున్సిపల్ అధికారులు కూడా ఘటనాస్థలాన్ని పరిశీలించారు.ప్రాణ నష్టం తప్పడంతో ఊపిరి పీల్చుకున్నారు స్థానికులు.ఎలాంటి జాగ్రత్త పాటించకుండా ఓ నిర్మాణ సంస్థ నిర్మాణాలు చేపడుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న నిర్మాణ సంస్థపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ భవనాన్ని నిర్మిస్తున్న బిల్డర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తిరుపతి తొక్కిసలాట ఘటనపై పాక జ్ఞానేశ్వరి దిగ్భ్రాంది



**కామారెడ్డి,జనవరి09(సూర్య రేఖ)**శ్రీవారి వైకుంఠ ఏకాదశి దర్శన టోకెన్ల జారీలో తిరుపతి తొక్కిసలాట ఘటనపై కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి దిగ్భ్రంది వ్యక్తం చేశారు.తిరుపతిలోని విష్ణు నివాసం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన దురాదృష్టకరమని ఆమె అన్నారు.మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు.గాయపడ్డ వారికి మెరుగైన వైద్య సేవలు అందించి వారిని ఆదుకోవాలని ఏపీ ప్రభుత్వానికి సూచించారు.

## లివేద పారశాలలో బీసీలకు రిజర్వేషన్ కల్పించండి

**బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మెట్టు గంగారాం..**




**రామాయంపేట,జనవరి09(సూర్య రేఖ)** భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలో జరుగుతున్న ప్రధానమైన దేవాలయాల్లో నియమిస్తున్న పూజారులు,ఎండోమెంట్ లో అన్ని రకాల వివిధ నియమకాలకు బీసీలకు 60 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు.బీసీలలో కూడా చాలా ఉత్తములు ఉన్నారని,అన్ని విధాల పోటీ పరీక్షలలో బీసీలకు అవకాశం కల్పించాలని అన్నారు. దేశంలో అన్ని ఆలయాలలో బీసీలను పూజారులుగా నియమించి ఆదర్శంగా నిలవాలని డిమాండ్ చేశారు.

## శ్రద్ధాకపూర్ న్యూ హెయిర్ కట్

# కొత్త లుక్ స్పెషలేంటో?

తెలుగులో సూపర్ క్రేజ్‌తోపాటు మంచి ఫ్యాన్ బేస్ ఉన్న భామల్లో టాప్‌లో ఉంటుంది బాలీవుడ్ నటి శ్రద్ధాకపూర్ ప్రభాస్‌తో కలిసి నటించిన సాహో చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది. శ్రద్ధాకపూర్ ఓ వైపు గ్లామరస్ రోల్స్ చేస్తూనే మరోవైపు నటనకు ఆస్కారమున్న పాత్రల్లో నటిస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తుంటుంది. గతేడాది స్త్రీ 2 సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేసింది. ఈ భామ నెట్టింట ఎంత చురుకుగా ఉంటుందో తెలిసిందే. తాజాగా శ్రద్ధాకపూర్ న్యూ హెయిర్ కట్ చేయించుకుంది. సెలూన్‌లో హెయిర్ స్టైల్ సెట్ చేయించుకున్న తర్వాత సెల్ఫీ దిగింది శ్రద్ధాకపూర్ . కొత్త సంవత్సరం.. కొత్త జుట్టు.. అంటూ న్యూ హెయిర్ స్టైల్‌కు క్యాప్షన్ ఇచ్చింది. ఇప్పుడీ స్టిల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇంతకీ శ్రద్ధాకపూర్ ఇలా కొత్త హెయిర్ స్టైల్ చేయించుకోవడం వెనుక సీక్రెట్ ఏమైనా ఉందా..? అంటూ తెగ చర్చించుకుంటున్నారు మూవీ లవర్స్. స్త్రీ 2 తర్వాత శ్రద్ధాకపూర్ నుంచి కొత్త సినిమా ప్రకటన రావాల్సి ఉంది.



# ఆషిఖి3పై ఎక్జయిటింగ్‌గా యానిమల్ బ్యూటీ తృప్తి డిమ్రి



ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఆల్ టైమ్ ఎవర్‌గ్రీన్ ఫేవరేట్ సినిమాలు కొన్నుంటాయి. ఆ జాబితాలో టాప్‌లో ఉంటుంది ఆషిఖి ఈ ఫ్రాంచైజీలో ఇప్పటికే ఆషిఖి 2 కూడా వచ్చిందని తెలిసిందే. అయితే ఇప్పుడిక ఆషిఖి3 టైం కూడా వచ్చేసింది. కార్తీక్ ఆర్యన్ హీరోగా ఈ సినిమా రాబోతున్నట్టు బీటౌన్ సర్కిల్ టాక్. కాగా ఈ సినిమాలో యానిమల్ హీరోయిన్ తృప్తి డిమ్రిని ఫీ మేల్ లీడ్ రోల్‌లో తీసుకోబోతున్నారని వార్తలు ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. తాజాగా దీనికి సంబంధించిన అప్‌డేట్ ఒకటి బయటకు వచ్చింది. ఈ సినిమాకు తృప్తి డిమ్రి సెటవదని భావిస్తున్న మేకర్స్ మరో భామను తీసుకోవాలని ప్లాన్ చేస్తున్నారని బీటౌన్ సర్కిల్‌లో వార్తలు హల్ చల్ చేస్తున్నాయి.

తాజా కథనాల ప్రకారం తృప్తి డిమ్రి ఈ ప్రాజెక్టు పట్ల ఎక్జయిటింగ్‌గా ఉన్నప్పటికీ.. మేకర్స్ మాత్రం ఈ భామ స్థానంలో కొత్తమ్మాయిని తీసుకోవాలని అనుకుంటున్నారని ఇన్‌సైడ్ టాక్. మరి మేకర్స్ రాబోయే రోజుల్లో దీనిపై ఏదైనా క్లారిటీ ఇస్తారేమో చూడాలి. భూల్ భూలయ్యా 3 సక్సెస్‌తో ఫుల్ జోష్ మీదున్నాడు కార్తీక్ ఆర్యన్. మరి ఈ క్రేజీ సినిమాపై రానున్న రోజుల్లో ఏదైనా స్పష్టత వస్తుందేమో చూడాలంటున్నారు సినీ జనాలు. యానిమల్ బ్యూటీ బాలీవుడ్ లెజెండరీ హీరోయిన్ మాధురీ దీక్షిత్‌తో సినిమా చేసేందుకు సైన్ చేసిందని బీటౌన్ సర్కిల్ సమాచారం. ఈ చిత్రాన్ని జల్సా అండ్ తుమ్హారీ సులు ఫేం విక్రమ్ మల్హోత్రా డైరెక్ట్ చేయబోతుండగా.. మరిన్ని వివరాలపై క్లారిటీ రావాల్సి ఉంది.

## సోషల్ మీడియాలో వేధింపులు..

# సైబర్ క్రైమ్‌ను ఆశ్రయించిన మరో నటి

సోషల్ మీడియా ద్వారా వేధింపులు పెరిగిపోతున్నాయి. సామాన్యులతోపాటు పలువురు సెలబ్రిటీలు కూడా లైంగిక వేధింపులకు గురవుతున్నారు. మొన్నటికి మొన్న మలయాళీ బ్యూటీ హనీరోజ్.. సోషల్ మీడియా ద్వారా తనను లైంగికంగా వేధింపులకు గురిచేస్తున్నారంటూ పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. తాజాగా మరో నటికి కూడా అదే పరిస్థితి ఎదురైంది. కథానాయిక నిధి అగర్వాల్ సోషల్ మీడియాలో వేధింపులు ఎదుర్కొంది. ఈ విషయంపై సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. సోషల్ మీడియా ద్వారా తనను ఇబ్బందికి గురిచేస్తూ, వేధిస్తున్నాడంటూ ఫిర్యాదులో పేర్కొంది. అంతేకాదు తనను చంపేస్తానంటూ బెదిరింపు కామెంట్స్ పెడుతున్నట్లు తెలిపింది. నిందితుడిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరింది. నటి ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు విచారణ చేపట్టారు. కాగా, నిధి అగర్వాల్ ప్రస్తుతం రెండు భారీ ప్రాజెక్ట్స్ చేస్తోంది. ఇద్దరు సూపర్‌స్టార్లతో రెండు పాన్ ఇండియా చిత్రాల్లో మెరిసేందుకు సిద్ధమైంది. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో 'హరిహర వీరమల్లు', పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ సాబ్' (%ఖయిఖ ౡఖఎ%)లో నటిస్తోంది. ఈ రెండు పాన్ఇండియా సినిమాలూ 2025లోనే విడుదల కానున్నాయి. ఇక ఈ రెండు చిత్రాలతోపాటు తెలుగు, తమిళంలో మరికొన్ని సర్‌ప్రైజింగ్ మూవీస్‌లో నటిస్తోంది ఈ ఇస్మార్ట్ భామ





# బ్యాక్ టు యాక్షన్ మూడ్

## కార్ రేసింగ్ టీంతో అజిత్‌కుమార్.. !

దుబాయ్ కార్ రేసింగ్‌లో కోలీవుడ్ స్టార్ యాక్టర్ అజిత్‌కుమార్ భారీ ప్రమాదం నుంచి బయటపడ్డ సంగతి తెలిసిందే. దుబాయ్‌లో రేసింగ్ ప్రాక్టీస్ చేస్తుండగా అజిత్ కారు ట్రాక్‌ను ఢీకొట్టింది. అయితే అప్రమత్తమైన అజిత్‌కుమార్ వెంటనే కారును కంట్రోల్ చేయడంతో పెను ప్రమాదం తప్పింది.. స్వల్ప గాయాలతో కారులో నుంచి బయటపడ్డాడు అజిత్ కుమార్. అయితే అజిత్ కుమార్ అభిమానుల్లో జోష్ నింపే వార్త ఒకటి ఫొటోల రూపంలో బయటకు వచ్చింది. అజిత్‌కుమార్ రేసింగ్ టీంతో కలిసి ఫొటోలు నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. అజిత్‌కుమార్ రేసింగ్ గురించి అతని మేనేజర్ సురేశ్ చంద్ర మాట్లాడుతూ..ఈ శనివారం జరగనున్న ఎండ్యూరెన్స్ రేసులో పాల్గొనే నలుగురు డ్రైవర్లలో మిస్టర్ అజిత్ ఒకరు. ఆయన వరుసగా నాలుగు గంటలు డ్రైవింగ్ ప్రాక్టీస్ చేశారు. చివరగా దాదాపు 3-3.5 గంటలు డ్రైవింగ్ చేశాడు. అయితే కొంచెం దృశ్యమానత (విజిబులిటి)లో నెలకొన్న సమస్య కారణంగా జరిగిన ప్రమాదంలో కారు దెబ్బతిన్నది. అయితే ఆయనకు ఏం కాలేదు. అంబులెన్స్ స్పాట్‌కు చేరుకుంది. అజిత్ కారులో నుంచి బయటకు వచ్చి.. దగ్గరలో ఉన్న గ్రిడ్‌కు వెళ్లారు. వైద్యులు ఆయన ఆరోగ్యాన్ని పరిశీలించారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఆయన నెక్స్ట్ ప్రాక్టీస్ సెషన్‌లో భాగంగా నేటి నుంచి యాక్షన్‌లోకి దిగుతారని చెప్పాడు. ఈ నేపథ్యంలో తాజా ఫొటోలు చూసిన అభిమానులు అజిత్‌కుమార్ యాక్షన్ మూడ్‌లోకి వచ్చేశాడంటూ సంబురాలు చేసుకుంటున్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,